నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..?
సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ **99666 41155**

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 17
శనివారం, అక్టోబర్ 11, 2025 , పేజీలు - 12 వెల: 2/-

# హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**హైదరాబాద్:** నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసు కెళ్తుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకో వాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరం లో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పా రు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఫలితాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 %ూూ% ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్. ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడు తున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచి నీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపా రు. ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠ శాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందు కుగాను రూ.11, 500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్య తరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొ న్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.


# ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సీఎం పరామర్శ

**నిజామాబాద్ :** నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డిపరామర్శించారు. ఈ రోజు భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనర్సమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి హాజర య్యారు. హైదరాబాద్ నుంచి నేరుగా హెలికాప్టర్ లో మధ్యాహ్నం ఒంటి గంటకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి కాన్వాయ్ లో బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు సీఎం చేరుకున్నారు. ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీఎంతోపాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని, హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు.



# హైదరాబాద్‌లో మరోసారి బుల్డోజర్ల జోరు

**- రూ.750 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**



**హైదరాబాద్:** మరోసారి హైడ్రా బుల్డోజర్లు పరుగులు పెట్టాయి. మహానగరాన్ని ఆక్రమణల నుంచి రక్షించి భవిష్యత్తు తరాలకు ఆక్రమణలు లేని హైదరాబాద్‌ను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించుకుంది. ఈ క్రమంలో తాజాగా షేక్‌పేట్ మండలం లోని బంజారాహిల్స్ రోడ్డు నం బర్–10లో వెలసిన ఆక్రమణలను తొలగించాయి. ఈ క్రమంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, రూ.750 కోట్ల విలువైన ఆస్తిని హైడ్రా కాపాడింది. ఈ 5 ఎకరాల భూమిలో జలమండలికి 1.20 ఎకరాలను గతంలో ప్రభుత్వం కేటాయించింది. ఆ 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెళ్లాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేట కుక్కలతో ఆ స్థలంలో కాపలా పెట్టాడు. హైడ్రాకు జలమండలి, రెవెన్యూ అధికారుల ఫిర్యాదు : ఈ విషయాలు అన్నింటిపై హైడ్రాకు జలమండలి, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం పార్థసారథి చేశాడని కంప్లైంట్ ఇచ్చారు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులను రెవెన్యూ, జలమండలి పెట్టింది. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే 403/52 బై నంబర్ వేసి ఆక్రమణలకు పాల్పడినట్లు నిర్ధారణ అయింది. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్? చేస్తున్నట్లు హైడ్రా తర్వాత భారీ బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించారు. ఫెన్సింగ్?తో పాటు లోపల ఉన్న షెడ్డులను హైడ్రా తొలగించింది. ఆ తర్వాత 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు చేసింది. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఛాన్స్ కొట్టేసిన నవీన్‌యాదవ్

**– భగ్గుమన్న అసంతృప్తి, అలకలు స్టార్ట్**



**హైదరాబాద్:** కయ్యాల కు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్‌లో అసలు కథ ఇప్పుడే మొదలైంది. జూబ్లీహిల్స్ ఉప సమరం వేళ అభ్యర్థిని ప్రకటించేదాకా ఒక ఎత్తు అభ్యర్థిని ప్రకటించాక మరో ఎత్తన్నట్టు ఉడుకు పుట్టించే సిసలైన ఎలక్షన్ ఎపిసోడ్ ఇప్పుడే షురూ అయింది. అధికార పార్టీగా ప్రత్యర్థుల కన్నా ముందుండాల్సిన పార్టీనిఈ కలహాలు వెనక్కి లాగుతాయా అంతా సెట్‌రైట్ చేసేందుకు హైకమాండ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి ముందుకు నడిపిస్తాయా ఇప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడటంతో ఇప్పుడు అందరి దృష్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికవైపు మళ్లింది. బస్తీమే సవాల్ అన్నట్టుగా ప్రధాన పార్టీలన్నీ పోటాపోటీగా ఉపసమరానికి సన్నద్ధమవుతున్నాయి. అయితే ఇక్కడ మాగంటి సునీత పేరు ప్రకటించి, అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ ఒకడుగు ముందుండగా కాస్త లేటైనా మల్లగుల్లాలు పడి నవీన్ యాదవ్‌ను క్యాండిడేట్‌గా కన్ఫామ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇక, బీజేపీ సైతం అదే పనిలో బిజీగా ఉంది. ఏ క్షణమైనా తమ అభ్యర్థిని కన్ఫామ్ చేసేందుకు చర్చోపచర్చలు జరుపుతోంది. అవన్నీ పక్కనపెడితేకాంగ్రెస్‌లో అప్పుడే కల్లోలం మొదలైపోయింది. అంతా సవ్యంగా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ ఎందుకవుతుంది? అందుకే అసలు సిసలు జగడం ఇప్పుడే ముదిరినట్టు కనిపిస్తోంది. టిక్కెట్ విషయంలో ఆశలు పెట్టుకున్న నాయకుల సంఖ్య. అంతకంతకూ పెరిగిపోవడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఎవరికివారు తమస్థాయిలో విశ్వప్రయ త్నాలు చేసినా చివరికి అవకాశం మాత్రం లోకల్ లీడర్ నవీన్ యాద వ్‌కు దక్కింది. దీంతో, ఒక్కసారిగా అసంతృప్తి భగ్గుమంది. అలకలు మొదలైపోయా యి. ఈ సీటు విషయంలో మొదట్నుంచీ పట్టుబడు తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్. తనకు అవకాశం ఇవ్వాల్సిం దేనని పార్టీ పెద్దలకు తేల్చి చెప్పారు. అయితే, ఇప్పుడు తనను కాదని, ఏడాది కింద పార్టీలో చేరిన నవీన్‌యాదవ్‌కు టిక్కెట్ కన్ఫామ్ చేయడం అంజన్‌కు ఆగ్రహం తెప్పించింది. దీంతో, రంగంలోకి దిగిన పార్టీ పెద్దలు ఆయనను బుజ్జగించేపనిలో నిమగ్నమ య్యారు. మంత్రులు పొన్నం, వివేక్‌లతో పాటు.. ఇంచార్జ్ నటరాజన్ కూడా అంజన్ నివాసానికి వెళ్లి బతిమాలాల్సి వచ్చింది. తనను అవమానించా రంటూ. అంతెత్తున కోపంతో అంజన్ ఎగిరిపడ్డప్పటికీ, పార్టీ లైన్ దాటిపోనంటూ చెప్పడం కొసమెరుపు.

## సీపీజీఈటీ రెండో దశ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల




**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టీజీ సీపీజీఈటీ2025 రెండో దశ ప్రవేశాలకు షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. 15వ తేదీన వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 15, 16 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలని, 17వ తేదీన ఎడిట్ చేసుకోవచ్చున్నారు. ప్రాథమిక సీట్ల కేటాయింపు జాబితాను 21వ తేదీన విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశా

# చర్చ 'ఎఫెక్ట్'


**అగ్రికల్చర్ సొసైటీకి కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను**
• ప్రభుత్వ స్థలంలో వెలిసిన గది
• ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్న అధికారులు





**- అగ్రికల్చర్ సొసైటీ స్థలంలో ఆక్రమంగా నిర్మించిన గది కూల్చివేత**
**- ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు**


**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం సుబాష్ చంద్రబోస్ నగర్‌లోగల అగ్రికల్చర్ సొసైటీ స్థలంలో అక్రమంగా నిర్మించిన గదిని వ్యవసాయ శాఖ, మండల అధికా రులు శుక్రవారం కూల్చివేశారు. వివరాలిలా ఉన్నాయి. 'అగ్రికల్చర్ సొసైటీకి కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను' అనే శీర్షికతో శుక్రవారం 'చర్చ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో సొసైటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. సొసైటీ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టినట్లు గుర్తించి గదిని కూల్చివేసినట్లు పంచాయతీ సెక్రటరీ రఘు తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన చెప్పారు. సొసైటీ స్థలాన్ని ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సొసైటీ సభ్యులు హెచ్చరించారు. కాగా ఆక్రమణ విష యాన్ని వెలుగులోకి తీసుకురావడంపై 'చర్చ' పత్రికను స్థానికులు అభినందించారు. అదేవిధంగా కథనం ప్రచురితమైన వెంటనే స్పందించిన అధికారులకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డీజీపీ ఎదుట మావోయిస్టు కీలక నేతల లొంగుబాటు



**హైదరాబాద్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలను వెల్లడించారు. డీజీపీ ఎదుట మావోయిస్టు కీలక నేతల లొంగుబాటు : కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోయారని డీజీపీ శివధర్? రెడ్డి వివరించారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులుగా ఉన్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారని శివధర్? రెడ్డి తెలిపారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారని వివరించారు. 11 ఏళ్ల వయసులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై : 'లొంగిపోయిన మావోయిస్టు కీలక నేతలు సర్కారు ఇచ్చిన పిలుపును అందుకుని జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లాలోని ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) అనే వ్యక్తి 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు. ఈయన 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట వెంకటరాజు లొంగిపోయారు' అని డీజీపీ శివధర్? రెడ్డి వెల్లడించారు. ఇటీవల కాలంలో 412 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని ఆయన వివరించారు. మావోయిస్టుల్లో విభేదాలు ఉన్నమాట వాస్తవమని డీజీపీ తెలిపారు.

# విశాఖను ముంబై తరహాలో అభివృద్ధి చేస్తాం



**అమరావతి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చాలా చేసా మని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే. దానిని మూతపడకుం డా చేయగలిగామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకురాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకు స్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృ ద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూం˘ల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపా రు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్ లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులుకు దిశానిర్దేశం. మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదు అనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

చర్చ 'ఎఫెక్ట్'అగ్రికల్చర్ సొసైటీ స్థలంలో ఆక్రమంగా నిర్మించిన గది కూల్చివేత

## ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం సుబాష్ చంద్రబోస్ నగర్‌లోగల అగ్రికల్చర్ సొసైటీ స్థలంలో అక్రమంగా నిర్మించిన గదిని వ్యవసాయ శాఖ, మండల అధికారులు శనివారం కూల్చివేశారు. వివరాలిలా ఉన్నాయి. 'అగ్రికల్చర్ సొసైటీకి కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను' అనే శీర్షికతో శుక్రవారం 'చర్చ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో సొసైటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. సొసైటీ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టినట్లు గుర్తించి గదిని కూల్చివేసినట్లు పంచాయతీ సెక్రటరీ రఘు తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన చెప్పారు. సొసైటీ స్థలాన్ని ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సొసైటీ సభ్యులు హెచ్చరించారు. కాగా ఆక్రమణ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడంపై 'చర్చ' పత్రికను స్థానికులు అభినందించారు. అదేవిధంగా కథనం ప్రచురితమైన వెంటనే స్పందించిన అధికారులకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వివి విద్యాలయంపై ఎంఈఓకు ఫిర్యాదు



చర్చ, సత్తుపల్లి:బెస్ట్ అవైలబులిటీ స్కూల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులను స్థానిక వివి విద్యాలయం అనుమతించక పోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవోకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సుమారు 80 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబులిటీ పథకం కింద ఎంపిక కాబడి వివి విద్యాలయానికి కేటాయించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ పాఠశాల యాజమాన్యం గత పది రోజుల నుండి ఈ విద్యార్థులను పాఠశాల తరగతులకు అనుమతించడం లేదని, దీనిపై పాఠశాల యాజమాన్యం వారిని అడుగగా గత మూడు సంవత్సరముల నుండి ఈ విద్యార్థులకు ప్రభుత్వము నుండి రావలసిన ఫీజులు రావడం లేదని, అయినప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులను పాఠశాలకు అనుమతించామన్నారని, పెద్ద మొత్తంలో ఫీజులు ఆగిపోవడంవల్ల ఆర్థిక ఇబ్బందులతో తమ పాఠశాల నిర్వహణ కష్టంగా ఉండటం వల్ల నే ఈ విద్యార్థులను తరగతులకు అనుమతించలేక పోతున్నామని చెప్పారన్నారు. ఈ విషయంలో విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు

## 29 వ రోజుకు చేరిన గిరిజన హాస్టల్ వర్కర్స్ సమ్మె




చర్చ, సత్తుపల్లి:ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన గిరిజన ఆశ్రమ పాఠశాలల, వసతి గృహాల డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె శుక్రవారంతో 29వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న కార్మికులకు సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మనో ధైర్యాన్ని కల్పించారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేసే దాకా, రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సామరస్యంగా పరిష్కారం చేసే దాకా పట్టు సడలకుండా సమ్మె నిర్వహిస్తామని ఎన్ని ఆటంకాలు ఎదురైనా పోరాడతామని విఠల్ స్పష్టం చేశారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావులు సంఘీభావం తెలిపారు. సమ్మెలో సుశీల, వెంకటే శ్వరరావు, పార్వతి, రాఘవమ్మ, సత్యనారాయణ, పద్మ, గౌరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది: సునీల్ కుమార్



చర్చ, భద్రాచలం:బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి బహిర్గతమైందని, బీసీ రిజర్వేషన్ బిల్లుపై చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడిందని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండలం కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైందని అన్నారు. బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

## సీలేరు పవర్ ప్లాంట్‌ను సందర్శించిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు




చర్చ, సత్తుపల్లి: పారిశ్రామిక శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏపీలోని అల్లూరి సీతారామరాజు ఈస్ట్ గోదావరి జిల్లా మోతుగూడెం మండలంలోగల ప్రముఖ లోయర్ సీలేరు పవర్ ప్లాంట్‌ను స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఇఇఇ, డిప్లొమా విద్యార్థినీ, విద్యార్థులు తమ సబ్జెక్టులలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి పారిశ్రామిక సందర్శనలు ఎంతగానో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఇఇఇ విభాగాధిపతి కె.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వృత్తిపరమైన ఇంజనీరింగ్ డిగ్రీని అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కెరీర్‌లో పారిశ్రామిక సందర్శనకు ప్రాముఖ్యత ఉందన్నారు. ఇది కళాశాల పాఠ్యాంశాల్లో భాగంగా పరిగణించబడుతుందని చెపాప్రు. టెక్స్‌ట్ బుక్ యొక్క పరిజ్ఞానంతోపాటు విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఆచరణాత్మక ధృక్పథాన్ని అందిస్తాయన్నారు. ఉపాధి ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. తయారీ, సేవలు, మార్కెటింగ్ వంటి వివిధ రంగాలలో విద్యార్థినీ, విద్యార్థులకు క్రియాత్మక అవకాశాలను అందించే లక్ష్యంతో పారిశ్రామికసందర్శనలను కళాశాలలు ఏర్పాటు చేస్తాయని చెప్పారు. ఈ సందర్శనలో కళాశాల సెక్రటరీ, కస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు షేక్ సైదులు, కె.ప్రతిమ, యన్‌జివి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి కి తీవ్ర గాయాలు



చర్చ, సత్తుపల్లి:విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన వేంసూరు మండలం దుద్దుపూడి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేంసూరు మండలం దుద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వ రరావు (వెంకట్) గత కొంతకాలంగా స్వగ్రా మంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు. గ్రామ సమీపంలో ఓ రైతు పొలంలో మోటర్ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో శుక్రవారం విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం స్తంభం పైకి ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై వరి పొలంలో పడిపోయాడు. స్థానికులు గుర్తించి 108 కు సమాచారం ఇవ్వడంతో పైలెట్ అన్వర్, టెక్నీషియన్ మురళీకృష్ణ అక్కడకు చేరుకొని ప్రథమ చికిత్స చేసి సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి




ఖమ్మం, అక్టోబర్ 10 : బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చకుండా గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పెట్టి ఈసీలకు తీరని అన్యాయం చేసినటువంటి బిజెపి పార్టీ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హెచ్చరించారు. రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు ర్యాలీలు చేయబోతున్నామని బి సీలకు ద్రోహం చేసిన ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడారు. బీసీల నోటి కాడ కూడుని లాక్కున్న రాజకీయ పార్టీలని వదిలిపెట్టమని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీ బిడ్డల బతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న బీసీలకు సాంకేతి కారణాలు చూపించి అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలు గుణపాఠం చెప్తారని అన్నారు. లిఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కేతేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్, కార్యదర్శి మసనం శివ నాగేశ్వరరావు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి ,యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్, మహిళా విభాగం నాయకురాలు చెన్న ఉమా తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటును స్థంబింపచేయండి

- జెడ్పీ సెంటర్ వద్ద బహుజన కులసంఘాల ధర్నా



చర్చ, ఖమ్మం: బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు స్టేను నిరసిస్తూ బహుజన కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్పీ సెంటర్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడకంటి రాంబాబు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నటించిన 42% రిజర్వేషన్ మూవీ క్లైమాక్స్‌కు చేరిందని, గత రెండు సంవత్సరాలుగా బీసీ సమాజాన్ని ఊహాలలోకంలో ముంచెత్తాడని ధ్వజమెత్తారు. నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇండియా కూటమి మెజార్టీ పార్లమెంటు సభ్యులతో పార్లమెంటును స్తంభింప చేసేదని, తెలంగాణ బీసీ సమాజంతో ఢిల్లీ నడిబొడ్డున ఆందోళన కార్యక్రమాలు చేసేదని అన్నారు. అవన్నీ చేయకుండా తెలంగాణ రాష్ట్ర పరిధిలోనే బీసీల పట్ల కపట ప్రేమను చూపించిన రేవంత్ రెడ్డి కుటిలత్వాన్ని తెలంగాణ బహుజన సమాజం గుర్తించిందని, ఇక మా ఓట్లు మావే మా సీట్లు మావే అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం జరుగుతుందని అన్నారు. మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో ఉన్న ఆధిపత్య కులాలను గల్లా బట్టి అడగాల్సిన అవసరం ఉందని అందుకు బీసీ సమాజం మేల్కోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు సంఘ నాయకులు ఆకుల గాంధీ మాట్లాడుతూ ఈ దేశంలో, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ ఆధిపత్య కులాలే అని, ఆ పార్టీలను వీడితే తప్ప మనకు రిజర్వేషన్ సాధ్యం కాదు అని అన్నారు. నంగారా బేరి రాష్ట్ర అధ్యక్షులు బద్రు నాయక్, మోకు దెబ్బ యువజన రాష్ట్ర అధ్యక్షులు పంది రాజు, వడ్డెర సంఘ నాయకులు సోమరాజు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్యలు మాట్లాడారు. పెద్దప్రోలు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అనిల్, ముదిరాజ్ సంఘం నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్, టీవీ రాజు, మల్లేష్ యాదవ్, మోకు దెబ్బ జిల్లా నాయకులు ఉపేందర్, తదిరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు





చర్చ, సత్తుపల్లి:బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు బీసీల ఆత్మగౌరవంతో ఆటలాడుకుందని, బీసీలను వంచిందని, బీసీలను చులకన చేసిందని విమర్శించారు .బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఆయన మంత్రిమండలిలో 42% బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని, అంతేగాక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం లో నియామకం అవుతున్న నామినేట్ పదవులలో బీసీలకు 42% ఇవ్వాలని, ఉద్యోగ విద్యా రంగాలలో కూడా 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ దృష్టిలో ప పెట్టుకొని ఈ నలభై రెండు శాతం డ్రామా రేవంత్ రెడ్డి సర్కారు ఆడిందని, ఎంతో విలువైన ప్రభుత్వ అధికారుల సమయాన్ని, కోర్టుల సమయాన్ని వృధా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు .రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరిన దగ్గర నుంచి, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ప్రజల యొక్క దృష్టిని వేరే విషయాల మీద మరల్చటం కోసం నానా రకాల డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయం రేవంత్ రెడ్డి సర్కార్ ను వెంటాడుతుందన్నారు. ఆ భయంతోనే స్థానిక సంస్థల న్నికలను ఆలస్యం చేయాలని చూస్తుందన్నారు. కాని దీనివల్ల గ్రామాలు రావలసిన నిధులు అన్ని వృధా అయిపోతున్నాయని, గ్రామ పంచాయతీలు కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దుస్థితికి చేరుకున్నాయని, అంతేగాక గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వకుండా ఆలస్యం చేసిందని, ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిల్లులు ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు .కాబట్టి సత్వరమే ఎన్నికలు నిర్వహించటానికి కావలసిన విధానాన్ని పొందుపరిచి స్థానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన మిశ్రా జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు %౦౧%.రహమతుల్లా సీనియర్ నాయకులు చీకటి వసంతరావు మెరుగు శేషగిరిరావు

# ఓటు హక్కును ఉల్లంగించే చర్యలను నిలిపివేయాలి







- రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్

చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి లో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మా ఓట్ల దొంగతనాన్ని ఆపండి, ఓటు హక్కు ఉల్లంఘనలకు నిరసనగా "మా ఓటు హక్కు ను రక్షించండి" అంటూ ఖమ్మం జిల్లా సత్తుపల్లినియోజకవర్గం నుండి భారత ఎన్నికల కమిషన్ కు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టి మొదటి వినతి పత్రం పై సంతకం చేసారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పౌరులమైన మా ఓటరు జాబితా తారుమారు ఔతుంది అని మరియు పౌరుల ఓటు హక్కు ఉల్లంఘించే చర్యలను వెంటనేనిలిపివేయాలని డిమాండ్ చేశారు.సత్తుపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓట్ చోరీ ప్రచార (ఓట్ల దొంగతనం) కార్యక్రమంలో భాగంగా సంతకాలు ప్రజల నుండి సేకరించి టీపీసీసీ ద్వారా ఎన్నికల కమిషన్ కు అందించి మా పోరాటం కొనసాగిస్తాం అని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కమల్ పాషా,ఐ శ్రీను,మానుకోట ప్రసాద్, పింగళి సామెలు,మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కుమారి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు అర్వపల్లి సందీప్ గౌడ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం
## అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్‌లో పొందుపరచాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం

చర్చ,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రజలకు శక్తినిచ్చే చట్టంగా సమాచార హక్కు చట్టాన్ని అభివర్ణించారు. ప్రతి పౌరుడు ఈ చట్టంపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐడీసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.

### కలెక్టర్ మాట్లాడుతూ

సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పారదర్శకతను పెంచుతూ అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని అన్నారు. ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోందని తెలిపారు.ప్రతి శాఖ అధికారులు తమ శాఖల కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు మొదలైన సమగ్ర సమాచారాన్ని జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు






చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రజలు దరఖాస్తు చేసుకునే ముందే సమాచారం అందుబాటులో ఉంటే పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుందని అన్నారు.అలాగే, ప్రతి కార్యాల యంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీలను నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలన్నారు.సమాచారాన్ని నిరాకరించి నప్పుడు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, అన్ని శాఖల అధికారులకు చట్టంపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, పారదర్శకతతో జవాబుదారీతనం పాటించడం అనే ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య అధికారి జయలక్ష్మి, డిసిఓ రుక్మిణి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జలాధికారి రమేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మనువాదం పై ఎక్కుపెట్టిన కలమే ఎర్ర ఉపాలి

- ఎర్ర ఉపాలికి నివాళులర్పించిన ప్రజా సంఘాలు, జర్నలిస్టులు
- మాదిగల దిక్కారస్వరమే ఎర్రఉపాలి : దరువు అంజన్న

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10 (చర్చ ): మహా ఆది జాంబవుని వారసుడు మాదిగ జాతి దిక్కర స్వరం ఎర్ర ఉపాలి అని పలువురు ప్రజా సంఘాల నాయకులు మరియు జర్నలిస్టులు కొనియాడారు, ఎర్ర ఉపాలి జీవితం ప్రజలకు అంకితం అని తను జీవించి ఉన్నన్ని రోజులు ప్రజల కొరకు పాటుపడ్డాడని



మానవజాతి జన్మత్వానికై మాదిగ జాతి హక్కులకై ఎడతెరిపిలేని యుద్ధం చేసిన వీరుడు ఎదవుపాలనితను జీవించి ఉన్నన్ని రోజులు ప్రజల కొరకు పాటుపడ్డాడని మానవజాతి జన్మత్వానికై మాదిగ జాతి హక్కులకై ఎడతెరిపిలేని యుద్ధం చేసిన మహనీయుడు ఎర్రగుమహనీయుడు ఎర్ర ఉపాలని కొనియాడారు, కుత్బుల్లాపూర్ గాజులరామారంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న, తెలంగాణ ఉద్యమకారులు ప్రజాకవి మోహన్ బైరాగి, దుద్దు రాహుల్ జర్నలిస్టులు డ్రా.ఎల్లంపల్లి నర్సింలు తొండ వెంకట్ నామమోహన్ డప్పు రామస్వామి జుట్టు సాయిలు సాయిరాజ్ ముత్యపాగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల అలయ్ బలయ్ ని జయప్రదం చేయండి

- 5వ మాదిగల ఆత్మీయ కలయిక
- మహా ఎంఆర్పిఎస్ పిలుపు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10(చర్చ):తరతరాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్నటువంటి మాదిగలు ఏకం కావాలని మాదిగ రిజర్వేషన్ ఫలితాలు అందరికీ దక్కాలని పలు ఉద్యమ సంఘాల నాయకులు అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్"



వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. ఈనెల 12వ తారీకు విజిపి ఫంక్షన్ హాల్ సూరారం విలేజ్ లో జరిగే ఐదవ మాదిగల ఆత్మీయ కలయిక మాదిగల అలైబలై కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న, ప్రజా కవి మోహన్ బైరాగి, డప్పు రామస్వామి,జోగు వెంకట్, జుట్టు సాయిలు,పాసాల బాలరాజ్, సాయిరాజ్, నామ మోహన్, సాయి రాజ్, దళిత కళాకారులు దుద్దు రాహుల్,సాయి తదితరులుపల్గొన్నారు.

# రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లతో ఆట

- హైకోర్టు స్టే ప్రభుత్వం వైఫల్యానికి చిహ్నం.
- కేంద్ర ప్రభుత్వం నిధులను మావి అని చెప్పుకోవడం శోచనీయం
- విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



చర్చ, ఖమ్మం:రవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు విధించిన స్టే రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో కాంగ్రెస్ పాలనకు నల్లపేజీగా నిలిచిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్రంగా పరిగణించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసం చట్టాన్ని తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం ఇప్పుడు న్యాయస్థానం చేతిలో చెంపదెబ్బ తిన్నదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ వర్గాల మద్దతు సంపాదించాలనే ఉద్దేశంతో తొందరపాటుగా రిజర్వేషన్లను ప్రకటించిందని ఆయన అన్నారు. కానీ ఆ ప్రక్రియలో సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించిన 'ట్రిపుల్ టెస్ట్' ప్రమాణాలను విస్మరించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు. బీసీ వర్గాల సామాజిక, విద్యా స్థితిగతులపై స్వతంత్ర కమిషన్ నివేదిక లేకుండా, ప్రభుత్వ అంచనాల ఆధారంగా శాతం నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేకపోవడం కాదు, కావాలనే నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. హైకోర్టు స్టే వెనుక ఉన్న అసలు కారణం రేవంత్ ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగమేనని మండిపడ్డారు. న్యాయ సలహాలను పట్టించుకోకుండా, అధికారుల సూచనలను పక్కన పెట్టి, కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లోనై తీసుకున్న నిర్ణయాలు ఈ అవమానకర పరిస్థితికి దారి తీశాయని ఆవేదన చెందారు. ప్రజాస్వామ్యంలో చట్టం కంటే పెద్దది ఏదీ లేదు. కానీ రేవంత్ ప్రభుత్వం చట్టాన్ని కాళ్ల కింద వేసి పరిపాలన చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలలో పరిపాలన స్తంభించిందని, ప్రజలకు అవసరమైన సేవలు అందడం కష్టమైందని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాల అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోందని, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్‌పై విరక్తి వ్యాపిస్తున్నదని ఆయన అన్నారు. కేవలం రాజకీయ లాభం కోసం చట్టాన్ని ఉల్లంఘించే ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయపరమైన పునాదులు లేకుండా నిర్ణయాలు తీసుకుందని, రాజ్యాంగం చెప్పిన సూత్రాలను విస్మరించిందని, ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా శిక్షిస్తారని అన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధానమైన సమస్యలు అలాగే అయిపోయాయని విమర్శించారు. ప్రతి పనిలో కూడా కమిషనర్ తీసుకోకుండా మంత్రులు పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా కనిపించట్లేదని అన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సైతం తామే తీసుకువచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పామాయిల్ సాగు విషయంలో కంపెనీ యజమానులు నకిలీ మొక్కలు పంపిణీ చేసి రైతులను నష్టపరిచినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించకపోతే జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన ఎదుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ డాక్టర్ నెల్లూరు బెనర్జీ, బోయినపల్లి సురేష్, రుద్ర గాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డిగ్రీ ఫీజులను వెంటనే తగ్గించాలి

- ఫీజుల పేరుతో విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయొద్దు
- పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు వి. విజయ్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని రామచంద్రా డిగ్రీ కాలేజీ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు వి. విజయ్ మాట్లాడుతూ డిగ్రీ కోర్సుల ఫీజులను అమాంతం పెంచడం హేయమైన చర్య. ఇది పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర. ప్రభుత్వ యూనివర్సిటీలను బలహీనపరచి, ప్రైవేట్ రంగానికి లాభం చేకూర్చే విధానమిది" అని తీవ్రంగా విమర్శించారు. గత కాలపు ఫీజులతో పోలిస్తే ప్రస్తుత పెంపు "భూమికి ఆకాశానికి తేడా"గా ఉందని తెలిపారు. దీని వల్ల పేద, ఆదివాసీ, గ్రామీణ విద్యార్థులు తీవ్ర ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్ అన్నారు "ప్రభుత్వాలు యూనివర్సిటీలకు ఇవ్వాల్సిన నిధులను తగ్గించడం మూలాన ఈ పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులపై ఫీజుల రూపంలో మోపిన భారాన్ని వెంటనే తగ్గించాలి. పెంచిన ఫీజులను రద్దు చేయకపోతే, పి.డి.ఎస్.యూ ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్, నరేందర్, లోకేష్, చంటి, లోహిత, నందిని, దీక్షిత, సుబ్బలక్ష్మి, సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి




- దాడికి నిరసనగా బస్టాండ్ సెంటర్లో మానవహారం

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్మించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ భారత దేశ న్యాయ చరిత్రలో ఇది చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి చేసిన సీనియర్ న్యాయవాది, మతోన్మాది రాజేష్ కిషోర్‌పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం జస్టిస్ గవాపైపే జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఉపేందర్, బపేష్, చంద్రగిరి ప్రసాద్, రసూల్ పాషా, జావీద్, రణధీర్, కొచ్చెర్ల రాకేష్, ఎస్ కే. నాదీమ్, ఇర్ఫాన్, అజయ్, రవి, చింటూ, నవారాక్, టీంకు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కర్వాచౌత్ వేడుకలు





ఉత్తర భారతదేశ మహిళలు భక్తిశ్రద్ధలతో కర్వాచౌత్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉత్తర భారతీయ మహిళలు సంప్రదాయ బద్ధంగా ప్రతీ ఏడాది కర్వాచౌత్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరించి, భర్తల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కోరుకుంటారు. కొత్తగూడెం పట్టణంలోని రామవరం, సూపర్ బజార్, కూలీలైన్, రుద్రంపూర్, హనుమాన్ బస్తీ, హెడ్ ఆఫీస్ ఏరియా, బాబు క్యాంప్, విద్యానగర్ కాలనీ, పాలకేంద్రం, గౌతంపూర్, బస్టాండ్ సెంటర్, ఇల్లెందులోని 14 నంబర్ బస్తీ, 2వ నంబర్ బస్తీ, కళాసీ బస్తీ, కొత్తకాలనీ, జేకే కాలనీ తదితర ప్రాంతాల్లో మహిళలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం వేళ చంద్రుడిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న పాత్రలో నూనెను ఉంచి, అందులోంచి భర్త ముఖం చూసిన తరువాత ఉపవాస దీక్షను విరమించి ప్రసాదాలు స్వీకరించారు. కుటుంబ



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా పరిధిలోని ఇల్లెందు, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు తదితర ప్రాంతాల్లో శుక్రవారం సుఖశాంతుల కోసం చేసిన ఈ దీక్షలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

## సీజేఐ గవాయ్‌పై దాడిని కార్మికవర్గం ఖండించాలి



చర్చ, సత్తుపల్లి:సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఆర్ఎస్ఎస్‌కు చెందిన న్యాయవాది కిషోర్ చేసిన బూటు దాడి హేయమైన చర్య అని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు ఖండించారు. శుక్రవారం వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సీఐటీయూ అనుబంధ హమాలీ, ఆటో, గ్రామపంచాయతీ రంగాల కార్మికులతో జరిగిన నిరసన ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విఠల్ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై దాడిని యావత్తు కార్మిక వర్గం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాడి చేసిన కిషోర్‌ను తక్షణమే శిక్షించాలని, మోడీ సర్కారు నోరు విప్పాలని, బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. దాడిని ఖండిస్తూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. ఈ నెల 18న సీఐటీయూ మండల మహాసభ జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బొందల యాకోబు, జొన్నలగడ్డ నాగరాజు,
రామారావు, రియాజ్, ఇమ్మడి నాగరాజు, కంచర్ల పుల్లయ్య, గోపాల్, నాగు, ద్రైద సుధాకర్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ రికవరీ ఇద్దరు నిందితుల అరెస్టు

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:మద్యం మత్తులో ఉన్న వ్యక్తి వద్ద నుంచి బంగారం చోరీ చేసిన ఘటనలో కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి బంగారం రికవరీ చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈనెల 3వ తేదీన నర్సయ్య షనే వ్యక్తి మద్యం మత్తులో పోస్టాఫీస్ సెంటర్లో ఉండగా సబ్బరపు ప్రవీణ్, సబ్బరపు వరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు కిరాయి ఆటోని ఆపి ఇంటి వద్ద దింపాలని చెప్పి నర్సయ్యను ఆటోలో ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో రామవరం గోధుమవాగు బ్రిడ్జి వద్దకు రాగానే ఆటో ఆపి, నర్సయ్యను ఆటోలో నుంచి దింపి, ఆటో వెళ్లిపోగానే నర్సయ్య వద్ద ఉన్న రెండు ఉంగరాలను నిందితులు చోరీ చేశారు. నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు నిందితులను గుర్తించి, వారిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి బంగారు ఉంగరాలను రికవరీ చేసి ఇరువురిని కొత్తగూడెం కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

## డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

### ఖైరతాబాద్ అబ్జర్వర్ గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది. ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్, టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి, అధిష్టానానికి అందజేయనున్నారు.

## మానసిక ప్రశాంతతతో సంపూర్ణ ఆరోగ్యం

### కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ






చర్చ ,భద్రాద్రి కొత్తగూడెం : అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు.

చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అ్నా రు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెం డు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.

## ఎన్నికలను వాయిదావేయడం దురదృష్టకరం

**మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సొప్పరి క్రాంతి**



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రాష్ట్ర హైకోర్టు రెండు వారాలపాటు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడం చాలా దురదృష్టకరమని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సొప్పరి క్రాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎన్నికలను వాయిదా వేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ విధంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. 56% బీసీ ప్రజల ఆశలకు విఘాతం కలిగించి నోటికాడి ముద్దను అడ్డుకున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలని, లేకపోతే బీసీలలోని అన్ని కులాలు రోడ్లపైకి వచ్చి నిలదీస్తారని హెచ్చరించారు. బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని అన్నారు. బీసీలంతా సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

## ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్‌కు వినతి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఏజన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యస్.సి.లకు ఆర్టికల్ 14, 15(4), 16(4) ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 15% రిజర్వేషన్ అమలు చేయాలని హైకోర్టు లాయర్ గడ్డం రాము, మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావులు శుక్రవారంజిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఓ.నెం. 3 తీసివేసిన, 50 % యస్.టి.లకు రిజర్వేషన్ మేము వ్యతిరేకం కాదని అన్నారు. మిగిలిన 50% ఓపెన్ రిజర్వేషన్ లలోనే ఎ.సి.లకు 15% రిజర్వేషన్ కల్పించి, లోకల్ ఎన్నికలలో మాకు అవకాశాలు కల్పించే విధంగా కృషిచేయాలని కోరారు. ఓపెన్ కేటగిరిలో ఓ.సి.లతో సమానంగా లోకల్ ఎన్నికలలో పోటీ చేసే స్థాయిలో యస్.సి.లు లేరని, ఓపెన్‌లో ఓ.సి. వాళ్లే పోటీ చేసే అవకాశం ఉంటుందని, దీని వలన యస్.సి.లకు అన్యాయం జరుగుతుందని, కాబట్టి యస్.సి.లకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి సిపారుస్సు చేయాలని కలెక్టర్ ను కోరారు.

# అసెంబ్లీ ఎన్నికలు బీహార్ సీఎంకు భారీ ఎదురుదెబ్బ
## ఆర్జేడీలోకి మాజీ ఎంపీ కుశ్వాహా, జేడీయూ సీనియర్ నేతలు

**పాట్నా:** అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకున్నది. అధికార జనతాదళ్ యునైటెడ్ కి చెందిన నేతలు ఒక్కక్కరిగా ఆ పార్టీని వీడుతున్నారు. విపక్ష రాష్ట్రీయ జనతాదళ్ పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా జేడీయూ మాజీ ఎంపీ సంతోశ్ కుశ్వాహా ఆర్జేడీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మరోవైపు ప్రస్తుతం బంకా నియోజకవర్గ ఎంపీ గిరిధారి యాదవ్ కుమారుడు చాణక్య ప్రకాశ్ రంజన్, జహనాబాద్ మాజీ ఎంపీ జగదీశ్ శర్మ కుమారుడు రాహుల్ శర్మ కూడా జేడీయూకి రాజీనామా చేశారు. తేజస్వీ యాదవ్ సమక్షంలో ఆర్జేడీలో చేరనున్నారు. దీంతో మరోసారి అధికారం చేజిక్కించుకోవాలనుకుంటున్న సీఎం నితీశ్ కుమార్‌కు సీనియర్ నేతలు పార్టీని వీడుతుండటంతో ఎదురుదెబ్బ తగిలినట్లయింది.పూర్ణియా ప్రాంతంలో కుశ్వాహా జేడీయూలో ప్రముఖ నేతగా ఎదిగారు. ఆయన ఆర్జేడీలో చేరనుండటంతో పార్టీ ఓటు బ్యాంకును భారీగా చీల్చే అవకాశం ఉన్నదని. అదేవిధంగా రాహుల్ శర్మ గతంలో



ఎమ్మెల్యేగా పనిచేశారు. చాణక్య ప్రకాశ్ జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్ కుమారుడు కావడంతో బంకా నియోజకవర్గంలో ఆర్జేడీకీ మరింత బలం చేకూరనుంది.కాగా, రెండు దశల్లో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించింది. మొదటి దశలో జరుగనున్న 121 అసెంబ్లీ స్థానాలకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడత ఎన్నికలు నవంబర్ 6న జరుగనున్నాయి. ఇక రెండో దశలో 122 స్థానాల్లో నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న విడుదల కానున్నాయితొలి దశలో.. ఉత్తర, దక్షిణ బీహార్‌లోని 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతాయి. వీటిలో పాట్నా, దర్భంగా, మధుపుర, సహర్స, ముజఫ్ఫర్‌పూర్, గోపాల్‌గంజ్, సీవాన్, సారణ్, వైశాలి, సమస్తీపూర్, బెగూసరాయ్, లఖీసరాయ్, ముంగేర్, షేక్పూరా, నలందా, బక్సర్, భోజ్‌పూర్ జిల్లాలు ఉన్నాయి.

# దగ్గు మందు మరణాలపై సీబీఐ దర్యాప్తు జరపాలని పిల్

**మధ్యప్రదేశ్:** రాజస్థాన్‌లో దగ్గు మందు కారణంగా చిన్నారులు మృతి చెందారని.. ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ దాఖలైన ప్రజప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించేందుకు



నిరాకరించింది. మొదట ధర్మాసనం నోటీసులు జారీ చేసేందుకు అంగీకరించినప్పటికీ.. కేసును పరిశీలించిన తర్వాత పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యూస్‌పేపర్లు చదివిన తర్వాత పిటిషనర్లు కోర్టును ఆశ్రయిస్తున్నారంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషన్‌ను వ్యతిరేకించారు. తాను ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం లేదని.. కానీ తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకున్నాయని, వాటిని విస్మరించలేమని మెహతా కోర్టుకు తెలిపారు. డ్రగ్స్ చట్టాలను అమలు చేసేందుకు తగిన వ్యవస్థలు ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో ఇప్పటివరకు ఎన్ని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారని పిటిషనర్ తివారీని ధర్మాసనం ప్రశ్నించింది. తాను ఎనిమిది నుంచి పది పిల్స్ పిటిషన్లను దాఖలు చేశానని తివారీ సమాధానం ఇవ్వగా.. ధర్మాసనం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. నాసిరకం మందులు మార్కెట్‌కు చేరకుండా తొలుత నాణ్యత పరీక్షా వ్యవస్థల్లోని లోపాలను దర్యాప్తు చేయాలని.. ఈ విషయంలో కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని పిల్‌లో న్యాయవాది తివారీ కోరారు. అమ్మకాలు, ఎగుమతులకు అనుమతించే ముందు ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో అనుమానిత ఉత్పత్తులకు టాక్సికాలజీ పరీక్షను తప్పనిసరి చేయాలని పిటిషనర్ కోరారు. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా మధ్యప్రదేశ్‌లో 23 మంది చిన్నారులు మృతి చెందారు. మృతి చెందిన పిల్లల్లో ఒకే రకమైన లక్షణాలు కనిపించాయి. అయితే, ఒక బిడ్డ కుటుంబం పోస్ట్‌మార్టంకు అంగీకరించింది. ఆ తర్వాత ఆ బిడ్డ మృతదేహాన్ని వెలికితీసి పరిశీలించారు. రాజస్థాన్‌లో ముగ్గురు పిల్లలు సైతం ఇలాంటి కారణాలతోనే మరణించారని భావిస్తున్నారు. పిల్లలకు జలుబు, దగ్గు సమస్యలు రాగా వారికి దగ్గు మందును సిఫారసు చేశారు. రెండు మూడు రోజుల తర్వాత పిల్లల్లో మూత్ర విసర్జన బంద్ ఆగిపోయింది. దర్యాప్తులో మూత్రపిండాలు పనిచేయడం లేదని.. ఆ తర్వాత కొద్దిరోజులకే పిల్లలు చనిపోతున్నట్లుగా గుర్తించారు. దగ్గు మందు సిరప్ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పలు రాష్ట్రాలో ఈ సిరప్‌ను బ్యాన్ చేశాయి.

# అయోధ్య సమీపంలో భారీ పేలుడు – ఐదుగురి మృతి

**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య సమీప గ్రామంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందగా పలువురు గాయపడ్డారు. పగ్లా గ్రామంలో భారీ పేలుడు సంభవించి ఓ ఇల్లు కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వెంటనే ఘటనాస్థలానికి చేరు కున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అయోధ్య జిల్లాలోని పూరా కలందర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పగ్లా గ్రామంలో గురువారం సాయంత్రం భారీ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా పేలుడు శబ్దం రావడంతో ఒక ఇల్లు కూలిపోయింది. ఈ ప్రమాదంలో చిక్కుకుని ఐదుగురు దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ అధికారులు, రక్షణ బృందాలు అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించాయి. బుల్డోజర్ సహాయంతో శిథిలాలను తొలగించే పనులు కొనసాగుతున్నాయి.ముందు జాగ్రత్తగాముందు జాగ్రత్తగా చుట్టుపక్కల ఇళ్లలోని వారిని ఖాళీ చేయించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు



వెల్లడించారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగా ఈ ఘటన జరిగిందని అంచనా వేశారు.సీఎం యోగి ఆదిత్యనాథ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి తగిన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అటు ఈ ఘటనపై ఆరా తీసి మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.ఘటన పై పూర్తి వివరాలుఎస్ఎస్పీ గౌరవ్ గ్రోవర్ తెలిపిన వివరాల ప్రకారం "సాయంత్రం సుమారు 7:15 గంటలకు గ్రామం వెలుపల ఉన్న ఓ ఇంటి పైకప్పు అకస్మాత్తుగా కూలిపోయిందని సమాచారం అందింది. ఆ సమయంలో భారీ శబ్దం వినిపించింది. వెంటనే పోలీసు, రెస్క్యూ టీమ్‌లు చేరి శిథిలాలను తొలగించడం ప్రారంభించాయి. ఆసుపత్రి వర్గాల ప్రకారం ఐదుగురు మరణించినట్లు నిర్ధారించారు. ప్రాథమికంగా చూస్తుంటే వంటగది పరిసరాలు ధ్వంసమై, అక్కడే పైకప్పు కూలినట్లు కనిపిస్తోంది".కారణాలపై దర్యాప్తు కొనసాగుతుంది అక్కడి జిల్లా కలెక్టర్ నిఖిల్ ఫుండే తెలిపిన వివరాల ప్రకారం "పేలుడు తర్వాత పైకప్పు కూలిపోయిందని సమాచారం వచ్చింది. ఐదుగురి మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించామని, ఘటన కారణాలను ఫోరెన్సిక్ నివేదిక రాకముందు ఖచ్చితంగా చెప్పలేమన్నారు. అయితే ఇది గ్యాస్ సిలిండర్ లేదా ప్రెజర్ కుకర్ పేలుడు కారణంగా జరిగి ఉండవచ్చని ప్రాథమిక అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు" తెలిపారు.

# జుబీన్ గార్గ్ మృతి కేసు ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది అరెస్ట్


**అస్సాం:** అస్సాం గాయకుడుజుబీన్ గార్గ్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు జుబీన్ మృతిపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ప్రమాద సమయంలో అక్కడున్న వారిపై నిఘా పెట్టారు. ఇప్పటికే జుబీన్ మేనేజర్ సిద్ధార్థశర్మ, నార్త్‌ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ చీఫ్



ఆర్గనైజర్ శ్యామ్‌కాను మహంత, జుబీన్ కజిన్ సోదరుడు సహా పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జుబీన్ గార్గ్ ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సిట్ బృందం అరెస్ట్ చేసింది. నందీశ్వర్ బోరా, పరేష్ బైశ్యాలను రోజులుగా ప్రశ్నించిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.గార్గ్ మృతిపై దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం.. గాయకుడి ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించారు. వారి ఖాతాల్లో దాదాపు రూ.కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీంతో గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందనే అనుమానంతో వారిని విచారించారు. అనంతరం నేడు అదుపులోకి తీసుకున్నారు.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై పిటిషన్లు

**జమ్మూ కశ్మీర్:** రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హోదా అంశంపై దాఖలైన పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది. విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక కార్యకర్త అహ్మద్ మాలిక్‌తో పాటు పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషనర్లు కోరారు.ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పునరుద్ధరించాలని ఆ సమయ



ంలో సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. జమ్మూ కశ్మీర్‌కు ముందస్తు రాష్ట్ర హోదా రాజ్యాంగపరమైన అవసరమని ఇర్ఫాన్ హఫీజ్ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పిటిషన్‌లో వాది అయిన ఇర్ఫాన్ హఫీజ్ లోన్.. సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గతంలో 2024 సెప్టెంబర్ నాటికి జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని, త్వరలోనే రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ఆదేశించిందని తెలిపారు.రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర హోదాను నిర్దిష్ట కాలపరిమితితో పునరుద్ధరించాలని కోర్టుకు ఒక ప్రతిపాదనను సమర్పించారు. జమ్మూ కశ్మీర్ మంత్రివర్గం ఆమోదించిన ఈ ప్రతిపాదన కాపీని కోర్టుకు సమర్పించామని ఆయన తెలిపారు. కేంద్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. ఈ అంశంపై జమ్మూ కశ్మీర్ పరిపాలనతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని, ఇందులో అనేక సున్నితమైన అంశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా కేంద్రపాలిత ప్రాంతాన్ని ప్రతికూల కోణంలో చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.

# కాబుల్‌లో భారత రాయబార కార్యాలయం

**ఢిల్లీ, అక్టోబర్ 10:** ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్న ఆమిర్ ఖాన్ ముత్తాఖీతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఇరువురు నేతలు రెండు దేశాలకు



సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబుల్‌లో భారత రాయబార కార్యాలయం మళ్లీ తెరుస్తామని ఈ సందర్భంగా జైశంకర్ ప్రకటించారు.ఉగ్రవాదాన్ని ఏరివేసేందుకు ఇరు దేశాలు కలిసి పోరాటం చేస్తాయని ఇరుదేశ విదేశాంగ నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించిన జైశంకర్.. సీమాంతర ఉగ్రవాదం పెంచి పోషిస్తున్న కొన్ని దేశాలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు.భారతదేశ భద్రతా సమస్యల పట్ల ఆఫ్ఘనిస్థాన్ చూపిస్తున్న సున్నితత్వాన్ని, సంఘీభావాన్ని భారత్ అభినందిస్తుందని జైశంకర్ పేర్కొన్నారు. ఇక, ఆఫ్ఘనిస్థాన్ ఎక్సలెన్సీ, వృద్ధి, శ్రేయస్సు పట్ల తమ దేశానికి నిబద్ధత ఉందని జైశంకర్ తెలిపారు. అయితే, రెండు దేశాలు ఎదుర్కొంటున్న సీమాంతర ఉగ్రవాదపు ఉమ్మడి ముప్పు వల్ల ఇవి ప్రమాదంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు.అలాగే, ఆఫ్ఘనిస్తాన్ స్థిరత్వానికి భారతదేశం దీర్ఘకాలంగా మద్దతు ఇస్తుందని జైశంకర్ హామీ ఇచ్చారు. ఆఫ్ఘనిస్తాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతతో పాటు ఆ దేశ స్వాతంత్ర్యానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం. జాతీయ అభివృద్ధికి, అలాగే ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందని జైశంకర్ తెలిపారు.

# బిహార్ రాజకీయాల్లో 'లాలూ' చెరగని ముద్ర- కుమారుడు తేజస్వీని సీఎం చేసేందుకు వ్యూహాలు

**బిహార్ :**బిహార్ అంటే లాలూ, లాలూ అంటే బిహార్' అనే విధంగా మూడు దశాబ్దాలు అక్కడి రాజకీయాలను శాసించారు ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకుతో బిహార్ రాజకీయాలను ఒంటిచేతితో నడిపారు. అందుకు మందిర్, మండల్ అంశాలు ఆయనకు ఎంతోగానో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, వెనకసీట్లో కూర్చొని తన కుమారుడు, రాజకీయ వారసుడు తేజస్వీయాదవ్‌ను ముందుకు నడుపుతు న్నారు. ముస్లిం-యాదవ్ ఫార్ములాతో ఆర్జేడీకి పూర్వవైభవం తేవటంసహా తన కుమారుడు, రాజకీయ వారసుడు తేజస్వీ యాదవ్‌ను సీఎం పీఠంపై కూర్చోబెట్టేందుకు తనదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నారు. 1990లో మందిర్, మండల్ అంశాలు దేశ రాజకీయాలను పూర్తిగా మార్చేశాయి. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అప్పటి ప్రధాని వీపీ సింగ్ నిర్ణయించగా, బీజేపీ సీనియర్ నేత లాల్‌కృష్ణ అద్వాణీ అలియాస్ ఎల్కే అద్వాణీ అయోధ్యలో రామమందిరం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒకరు రాజకీయాల్లో బీసీ కార్డును కీలకాంశంగా మార్చగా, మరొకరు ఇద్దరు ఎంపీలు ఉన్న బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా అవతరించేందుకు కారణమయ్యారు. అయితే ఆ 2 అంశాలను తనకు అనుకూలంగా మార్చుకున్న లాలూ, 3 దశాబ్దాలపాటు బిహార్ ఎన్నికల్లో వరుస విజయాలు నమోదు




చేశారు.1989 లోక్‌సభ ఎన్నికల్లో రాజీవ్‌గాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ మెజార్టీ సాధనలో విఫలమైంది. బోఫోర్స్ కుంభకోణం తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన వీపీ సింగ్ జనతాదళ్ పార్టీని ఏర్పాటు చేశారు. బీజేపీ మద్దతుతో కేంద్రంలో వీపీ సింగ్ సారథ్యంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటైంది. 1990 ఆగస్టులో వీపీ సింగ్ సర్కార్ బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫార్స్‌లను అమలుచేయాలని నిర్ణయించింది. దీంతో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎంతో మంది యువకులు ఆత్మాహుతికి పాల్పడ్డారు. ఆ రెండు అంశాలు లాలూకు జాక్‌పాట్‌గా మారాయి. రిజర్వేషన్ల అంశం అగ్రవర్ణాల వారిని బీసీ వ్యతిరేకులు అనే ముద్రపడేలా చేసింది. అప్పుడు బిహార్ సీఎంగా ఉన్న లాలూ కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వ్యక్తిగా మలుచుకున్నారు.అద్వాణీని అరెస్ట్ చేసిన బిహార్ పోలీసులుబిహార్ రాజకీయాలను మండల్ అంశం పూర్తిగా మార్చేసింది. ఆ తర్వాత దశాబ్దకాలం కుల రాజకీయాలు బిహార్‌లో ఇతర ఎన్నికల అంశాన్ని అధిగమించాయి. మందిర్ ప్రభావంతో లాలూ బలపడ్డారు. అద్వాణీ రథయాత్ర కేంద్రంలో అధికారంలో ఉన్న వీపీ సింగ్ ప్రభుత్వానికి సవాల్ మారింది. 1989లోక్‌సభ ఎన్నికల్లో 85 స్థానాలు గెలుపొందిన బీజేపీ, వీపీ సింగ్ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. కేంద్ర సర్కార్ మనుగడ బీజేపీ మద్దతుపై ఆధారపడి ఉండటంతో ప్రధాని వీపీ సింగ్ అద్వాణీ రథయాత్రను ఆపలేకపోయారు. కానీ రథయాత్రను అడ్డుకోవాలని అప్పుడు బిహార్ సీఎంగా ఉన్న జనతాదళ్‌కు చెందిన లాలూను ఆయన కోరారు. 1990 అక్టోబర్ 23న సమస్తీపుర్‌లో అద్వాణీని బిహార్ పోలీసులు అరెస్ట్ చేశారు. అదేరోజు పట్నాలోని గాంధీ మైదాన్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో లాలూ ప్రసంగించారు. బిహార్ మతపరమైన హింసకు చోటులేదన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని లాలూ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌కు అంబులెన్స్‌లు బహుమతిగా ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్‌కు ఐదు అంబులెన్స్‌లను భారత్ బహుమతిగా ఇచ్చింది. భారత్‌లో పర్యటిస్తున్న ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకికి, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుక్రవారం వీటిని అందజేశారు.సద్భావన సంజ్ఞగా ఆఫ్ఘనిస్థాన్‌కు 20 అంబులెన్స్‌ల బహుమతిలో భాగం ఆ దేశ విదేశాంగ మంత్రి సమక్షంలో ఐదింటిని




అందజేసినట్లు ఆయన తెలిపారు.కాగా, కరోనా మహమ్మారి సమయంతో పాటు చాలా కాలంగా ఆఫ్ఘనిస్థాన్ ప్రజల ఆరోగ్య భద్రతకు భారత్ మద్దతిస్తున్నట్లు ఎస్ జైశంకర్ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆఫ్ఘన్ ఆసుపత్రులకు ఎంఆర్ఐ, సిటీ స్కాన్ యంత్రాలను కూడా అందిస్తామని తెలిపారు. రోగ నిరోధకత, క్యాన్సర్ వ్యాక్సిన్లతోపాటు యూఎన్ఓడీసీ ద్వారా ఔషధాలు, మెడికల్ సామగ్రిని సరఫరా చేసినట్లు వివరించారు.మరోవైపు ఆఫ్ఘనిస్థాన్‌కు మరింత సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఎస్ జైశంకర్ తెలిపారు. ఆరు కొత్త ప్రాజెక్టులను ఆ దేశంలో చేపడతామని చెప్పారు. ముఖ్యమైన దౌత్య చర్యలో భాగంగా కాబూల్‌లోని సాంకేతిక మిషన్‌ను భారత రాయబార కార్యాలయ హోదాకు శుక్రవారం అప్‌గ్రేడ్ చేసినట్లు ప్రకటించారు. ఆఫ్ఘన్ ప్రజల పొరుగు

# త్వరలో దేశవ్యాప్తంగా సర్ త్వరలో ఏ రాష్ట్రాల్లో జరుగుతుందంటే

దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ దశలవారీగా ప్రారంభించే అవకాశం ఉన్నది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఈసీ అధికారులు తెలిపారు. స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరుగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్ ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేమని ఈసీ చెబుతున్నది. వచ్చే ఏడాది అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఐదు రాష్ట్రాలతో పాటు తొలి దశలో పలు రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభించే ఛాన్స్ ఉంది. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను




ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గత సోమవారం తెలిపారు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు () రాబోయే నుంచి 15 రోజుల్లో సర్ ప్రక్రియను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రక్రియ పూర్తయ్యాక రాష్ట్రాల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ప్రధాన ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో 2008 నుంచి ఓటర్ల జాబితాలున్నాయి. ఆ సమయంలోనే దేశ రాజధానిలో చివరిసారిగా సమగ్ర సవరణ జరిగింది. ఉత్తరాఖండ్‌లో చివరి సర్ 2006లో నిర్వహించగా.. ఆ సంవత్సరం ఓటర్ల జాబితా ఇప్పుడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. చాలా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల చివరి సర్ ప్రక్రియ 2002 నుంచి 2004 మధ్య జరిగింది. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది.

చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం,
అక్టోబర్ 11, 2025



# చంద్రబాబు విజనరీ లీడర్ ప్రతీ అడుగు ప్రగతి దిశవైపే



**అమరావతి, అక్టోబర్ 10:** రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడుకు 15 ఏళ్ల సీఎం పదవీ ప్రస్థానం పూర్తైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . శుక్రవారం నాడు మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 15 ఏళ్ల పాలనలో అభివృద్ధి, పరిపాలన, ప్రజా సేవకు కొత్త ప్రమాణాలు సృష్టించారన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్ రూపకర్త, దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. సాంకేతికత, పారదర్శకత, పరిపాలనలో ప్రగతిశీలతో కూడిన నాయకత్వం చంద్రబాబుది అని చెప్పుకొచ్చారు.రాష్ట్ర అభివృద్ధి, ఉద్యోగ సృష్టి, పెట్టుబడులు ప్రతి రంగంలో సుస్థిర మార్గదర్శకుడిగా ఆయన నిలిచారని వెల్లడించారు. రైతు నుంచి ఐటీ ప్రొఫెషనల్ వరకు అందరికీ చేరువైన నాయకుడు చంద్రబాబు అని.. గ్రామీణ అభివృద్ధి, నగరీకరణ, మహిళా సాధికారతలో నూతన దిశ చూపిన నాయకుడంటూ కొనియాడారు. తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన విజనరీ లీడర్ చంద్రబాబు అని పేర్కొన్నారు. కష్టాలు, ప్రతికూలతల మధ్య ప్రజల కోసమే అహర్నిశలు శ్రమించిన అభివృద్ధి శిల్పి అని చెప్పుకొచ్చారు. ప్రతి అడుగు ప్రగతి దిశ వైపు వేసే ఆయన వెంట ప్రయాణించడం, ఆయన మంత్రివర్గంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం అదృష్టమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌లో పేర్ని నాని హంగామా



**కృష్ణా జిల్లా, అక్టోబర్ 10:** మాజీ మంత్రి పేర్నినానిరెచ్చిపోయారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో సీఐతో వాగ్వివాదానికి దిగారు మాజీ మంత్రి. ఇటీవల పేర్ని నాని నాయకత్వంలో మెడికల్ కాలేజ్ వద్ద వైసీపీ శ్రేణులు నిరసనకు దిగారు. అయితే అనుమతులు లేని నిరసనలో పాల్గొన్నారని పేర్ని నానితో సహా 400 మందికి 41ఏ నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే పోలీసుల నోటీసులకు సమాధానం ఇవ్వొద్దని వైసీపీ గ్రూపులో నగర అధ్యక్షులు మేకల సుబ్బన్న మెసేజ్ చేశారు. ఈ క్రమంలో కేసు విచారణలో భాగంగా సుబ్బన్నను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు పోలీసులు.విషయం తెలుసుకున్న పేర్నినాని.. కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని హంగామా చేశారు. ఆర్ పేట సీఐతో మాజీ మంత్రి వాగ్వివాదానికి దిగారు. ఒకానొక సందర్భంలో సీఐలతో అత్యంత దురుసుగా ప్రవర్తించారు పేర్నినాని. స్టేషన్‌లో పేర్ని నాని చర్యలతో విస్తుపోయిన పోలీసులు... అతడిని స్టేషన్ నుండి వెళ్లిపోవాల్సిందిగా కోరారు.

# జగన్ ఐదేళ్లలో వేల కోట్లు దోచుకున్నారు



**విజయవాడ, అక్టోబరు10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్లలో వేల కోట్లు దోచుకున్నారని.. ఇంకా సరిపోలేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్‌కి ఐదేళ్లు అధికారం ఇస్తే... ఏమి చేయలేక.. ఇప్పుడు తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో జీఎస్టీ 2.0 ఫలితాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. (శుక్రవారం) విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు యామిని శర్మ.పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీలని అభివృద్ధి చేస్తే జగన్ అండ్‌కో కు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో కోర్టు జగన్‌కి మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం జగన్‌కి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. నిన్న మెడికల్ కాలేజీ మొండి గోడలు చూడటానికే జగన్ వెళ్లారని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని పేర్కొన్నారు యామిని శర్మ.పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీలని అభివృద్ధి చేస్తుంటే.. జగన్ చూసి తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఏపీ అభివృద్ధిని చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం జరిగితే ఇంకా బెడ్స్ పెరుగుతాయని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఎక్కువగా అందుతాయని వివరించారు. ఐదేళ్ల జగన్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని సాధినేని యామిని శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం




**ఎన్టీఆర్ బ్యూరో:** మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ లో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తొలుత మంత్రి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా.ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లుతోందన్నారు.ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యాంటీనటల్ యాంగ్జైటీ డిజార్డర్‌కు 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు.

# పారిశ్రామికవేత్తలని జగన్ అండ్ కో బెదిరిస్తున్నారు



**అనకాపల్లి, అక్టోబరు10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని సెటైర్లు గుప్పించారు. అనకాపల్లి జిల్లాలో ఎంపీ రమేశ్ (శుక్రవారం) పర్యటించారు. ఈ సందర్భంగా రమేశ్ మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోం దని విమర్శించారు ఎంపీ రమేశ్.గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు.గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలోని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఆక్షేపించారు ఎంపీ రమేశ్.దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు ఎంపీ రమేశ్ జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమా ధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ మేరకు(శుక్రవారం) సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై మంత్రి మాట్లాడారు. ఇవాళ జరిగిన క్యాబినెట్ మీటింగ్ రాష్ట్ర ఆర్థిక పురోగతి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు స్పష్టం చేశారు.గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటిని ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కూ నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. మరోవైపు ఏపీలో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి చూపుతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. రిలయన్స్ కంజ్యూమర్ ప్రొడక్ట్స్ 40 వేల కోట్లతో వచ్చే మూడేళ్లలో దేశవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. అందులో భాగంగానేటూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దాని కోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

# ఏపీ లిక్కర్ స్కాం కేసు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంలో ఊరట



**ఢిల్లీ, అక్టోబరు10:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. లిక్కర్ కేసులో మధ్యంతర రక్షణ కల్పించింది సుప్రీంకోర్టు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ని గతంలో ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ(శుక్రవారం) విచారణ జరిపింది. తుడా చైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రతివాదులకి నోటీసులు జారీ చేసింది సుప్రీంకోర్టు. తదుపరి విచారణని నాలుగు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది.తదుపరి విచారణ వరకూ మోహిత్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించింది సుప్రీంకోర్టు. కేవలం తన పేరుతో ఉన్న కారులో డబ్బు పట్టుబడిందని.. ఏపీ పోలీసులు ఆయనపై కేసు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారని న్యాయస్థానానికి తెలిపారు మోహిత్‌రెడ్డి న్యాయవాది. ఇదే కేసులో తన తండ్రి జైల్లో ఉన్నారని, తనని కూడా పంపాలని చూస్తున్నారని మోహిత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మోహిత్‌రెడ్డి వాదనలను ఖండించారు ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.మోహిత్‌రెడ్డిని అరెస్ట్ చేసింది కారు పట్టుకున్నందుకు కాదని... కారులో పెద్ద మొత్తంలో డబ్బులని అక్రమంగా తరలిస్తున్నందుకు కేసు నమోదు చేశారని న్యాయవాది ముకుల్ రోహత్గి గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో... ఈ కేసు పెట్టారని, ఆయన తండ్రి ఒక రాజకీయ నేత, మోహిత్ రెడ్డి కూడా ఎన్నికల్లో పోటీ చేశారని పేర్కొన్నారు ముకుల్ రోహత్గి. ఇది మద్యం కుంభకోణానికి సంబంధించిన వ్యవహారమని, అక్కడ ముడుపుల రూపంలో తీసుకున్న డబ్బులు ఎన్నికల్లో ఖర్చు చేయడానికి తరలించారని తెలిపింది ప్రభుత్వం. ఇలాంటి కుంభకోణాన్ని తన సర్వీసులో ఎప్పుడూ చూడలేదని న్యాయస్థానానికి ముకుల్ రోహత్గి వివరించారు.సుమారు రూ.3,500 కోట్ల కుంభకోణం దర్యాప్తులో అనేక విషయాలు వెలుగు చూస్తున్నాయని ముకుల్ రోహత్గి తెలిపారు. మద్యం విధానంలో మార్పులు చేసి. ప్రముఖ కంపెనీల పేరున్న బ్రాండ్స్ అన్ని తీసేసి. ఊరు, పేరు లేని బ్రాండ్స్‌ని తీసుకువచ్చారని వివరించింది ప్రభుత్వం. మద్యం విధానం ద్వారా. దాదాపు వంద రెట్లకు పైగా నిధులు సమకూర్చుకున్నారని, వాటినే ఎన్నికల్లో ఖర్చు చేశారని ముకుల్ రోహత్గి వెల్లడించారు. ఏపీ ప్రభుత్వం తన వాదనలనూ కౌంటర్‌లో చెప్పాలని ఆదేశించింది జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది ధర్మాసనం. అప్పటి వరకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది సుప్రీంకోర్టు. నాలుగు వారాల తర్వాత విచారణ చేపడుతామని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది.

# పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది తల్లిదండ్రులు ఆలోచించాలి



**విజయవాడ, అక్టోబర్ 10:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినిలతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డి.ఎం.హెచ్.ఒ సుహాసిని ర్యాలీలో పాల్గొన్నారు. ఐఎంఏ హాల్ నుంచి ఏలూరు రోడ్, అప్సర థియేటర్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని.. విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలని సూచించారు. మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోందన్నారు.ప్రపంచంలో 90 కోట్ల మంది మానసిక వ్యాధులుతో బాధ పడుతున్నారని మంత్రి వెల్లడించారు. వారిని ముందుగా గుర్తించకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారని తెలిపారు. సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉందన్నారు. ఆర్థిక ప్రభావం కూడా ఒక ట్రిలియన్ డాలర్లుగా ఉందని అన్నారు. మానసిక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని వ్యాఖ్యానించారు. పిల్లలపై కూడా అనేక విధాలుగా ఒత్తిడి పెరుగుతోందన్నారు. యువత, చిన్న పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. 2021లో 8067 మంది ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి చెప్పుకొచ్చారు.మానసిక వ్యాధులకు చికిత్స అందించేందుకు అవసరమైన సైకియాట్రిక్‌లు మన దగ్గర లేరన్నారు. లక్ష మందికి ముగ్గురు సైకియాట్రిక్‌లు అవసరం ఉంటే 0.75 శాతమే ఉన్నారని వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తున్నామని.. దేశంలో ఏపీ మంచి వైద్యం అందించడంలో ముందున్నామని వెల్లడించారు. క్లినికల్ సైకాలజీ ఏర్పాటుకు ఇండ్లాస్‌కు అవకాశం ఇచ్చామన్నారు. మానసిక వ్యాధులపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం ఇప్పించాలన్నారు. పిల్లలు బాగా ఎదగాలనీ కోరుకోవాలి.. కానీ ఒత్తిడి చేసి వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయవద్దని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.వాటికి బానిస కావొద్దు: కలెక్టర్ మానసిక ధృడత్వం నేడు చాలా ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీ శా అన్నారు. చాలా మంది చిన్న అంశాలకే ఒత్తిడికి గురి అవుతున్నారని.. నలుగురితో కలిసి ఉండలేక మెంటల్‌గా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి సమాజంలో సెల్‌ఫోన్ కూడా మానసిక వ్యాధులకు ప్రధాన కారణంగా చెప్పుకొచ్చారు. గేమ్స్, సోషల్ మీడియా ప్రభావం యువతపై బాగా ఉంటుందని.. వాళ్ల ప్రపంచం దాటి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. సమాజం మొత్తం ఈ తరహా ఘటనలపై ఆలోచన చేయాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ గేమ్స్‌కు బానిస కాకుండా చూడాలని సూచించారు. సైకియాట్రిక్‌లు ద్వారా తొలి దశలో వైద్యం అందించేలా చూడాలని.. ప్రతి ఒక్కరూ మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు.

# వైద్య విద్యలో పేదలకు అవకాశం ఇవ్వడమే పీపీపీ మోడల్ ఉద్దేశ్యం



**అమరావతి:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం వెళ్లి గోడలు, ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు చూసి వచ్చారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. వాటిని చూసి ఆహా. ఓహో. అంటూ ప్రజల్ని మోసం చేసే విధంగా డ్రామాలు ఆడారని ఆరోపించారు. పీపీపీ మోడల్ అంటే ప్రైవేట్‌కి అమ్మేయడం కాదు.. పనుల్లో ప్రైవేట్ సహకారం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. కాలేజీల నియంత్రణ అంతా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.వైద్య విద్యలో నాణ్యత పెంచడం, పేదలకు అవకాశం ఇవ్వడమే పీపీపీ మోడల్ ఉద్దేశ్యమని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. పీపీపీ పద్ధతిలో ప్రతి మెడికల్ కాలేజీలో 50% సీట్లు పేద విద్యార్థులకే కేటాయిస్తామని పేర్కొన్నారు. అలాగే.. పేద విద్యార్థులకు అదే కేటాగిరి కింద రూ.15 వేల కేటాయించబడతాయని చెప్పారు. పీపీపీ పద్ధతిని నేషనల్ మెడికల్ కమీషన్ చైర్మన్ డాక్టర్ అభిజాత్ సేట్ సమర్థించారని గుర్తు చేశారు. వైద్య విద్యను ముందుకు తీసుకువెళ్లాలంటే పీపీపీ సరైన దారి అని ఎన్ఎంసీ స్పష్టం చేసిందని వెల్లడించారు.పీపీపీ కాలేజీల ద్వారా పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో మెడికల్ చదివే అవకాశం కలుగుతోందని పట్టాభిరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జీవో నెం.108 విడుదల చేసింది జగన్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. అదే జీవోను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ జీవో ప్రకారమే జరుగుతున్న పనుల్ని వైసీపీ నేతలు కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు.

# హిందూ దేవాలయాలని రేవంత్ ప్రభుత్వం కూల్చేస్తోంది

హైదరాబాద్, అక్టోబరు10: బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్య క్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడారు రాంచందర్ రావు.జూబ్లీహిల్స్‌లో తాము గెలుసామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా



కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లెవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని ఉద్ఘాటించారు రాంచందర్ రావు.భాగ్యనగరాన్ని వరల్డ్‌కే తలమానికంగా మారుస్తామని బీఆర్ఎస్ గతంలో చెప్పిందని.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు ఎందుకు పడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ మ్యాన్ హోల్స్‌లో పడి, అగ్నిప్రమాదాలు జరిగి పలువురు మరణి స్తూనే ఉన్నారని వాపోయారు. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగా యని ఆక్షేపించారు. ఎర్రగడ్డలో ప్రజలు, కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికకు భూమి కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పరిధిలో గుళ్లు కూలగొడుతున్నారని ఆరోపించారు. మూడురో జుల్లో అభ్యర్థిని ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీటు గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కానుకగా బీజేపీ శ్రేణులు ఇవ్వాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి రాజకీయ మార్పు చూడాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాన్ని ప్రజలు తిప్పికొట్టాలని రాంచందర్ రావు సూచించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలేజీలో భారీ దోపిడీ



హైదరాబాద్, అక్టోబరు10: కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెందిన అబ్దుల్లా పూర్ మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో భారీ దోపిడీ జరిగింది. కాలేజీలోని లాకర్స్ బ్రేక్ చేసి కోటి రూపాయలు దోచుకెళ్లారు దొంగలు. మూడు ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన డబ్బులు ఓకే చోట జమ చేశారు నిర్వాహకులు. సేఫ్ లాకర్స్‌ని సైతం బ్రేక్ చేసి డబ్బులు దోచుకెళ్లారు దుండగులు. ఈ విషయంపై వెంటనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.ఈ క్రమంలో బ్రిలియంట్ కాలేజీకి వచ్చి విచారణ జరుపుతున్నారు పోలీసులు. దొంగ ఒక్కరే లాకర్‌లోని డబ్బులు దోచుకుని పోయి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. 200 సీసీ కెమెరాలు ఉన్న డీవీఆర్‌ని సైతం ఎత్తుకెళ్లారు దుండగులు. పోలీసులకు క్లూస్ చిక్కకుండా దొంగలు జాగ్రత్తలు పాటించినట్లు సమాచారం. దుండగుల కోసం కాలేజీ దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దొంగల కోసం ప్రత్యేకంగా ఒక పోలీస్ టీం గాలింపు చర్యలు చేపట్టింది. అనుమానిత వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు సూచించారు.

# మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబరు10: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ కేటాయించకపోవడంపై మాజీ ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత అంజన్‌కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ రాకుండా చేసిందెవరో త్వరలో చెబుతానని షాకింగ్ కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీకి తాను అర్హుడిని కాదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాత్రమే లోకల్, నాన్ లోకల్ సమస్య ఎందుకు వచ్చిందని వారిని ప్రశ్నించారు. గతంలో ఒకాయన కామారెడ్డిలో, మల్కాజ్‌గిరిలో పోటీ చేసినప్పుడు ఇది గుర్తుకు రాలేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వారిని నిలదీశారు. కష్టకాలంలోనూ కాంగ్రెస్‌లో ఉన్నానని, పార్టీ కోసం పని చేశానని మండిపడ్డారు. తనకు టికెట్ రాకుండా చేసింది ఎవరో త్వరలో చెబుతానని అన్నారు. కనీసం జూబ్లీహిల్స్ కమిటీలో కూడా తనను తీసుకోలేదని వాపోయారు. వాళ్లు తమను తొక్కుకుంటూ పోతే, తాము ఎక్కుకుంటూ పోతామని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌నని, ఎక్కడైనా పోటీ చేయవచ్చన్నారు.



జూబ్లీహిల్స్ అభ్యర్థిని ఎంపిక చేసేటప్పుడు కనీసం నన్ను సంప్రదించారా అని వారిని నిలదీశారు. కార్యకర్తలతో భేటీ తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసింది ఎవరూ..? అని నిలదీశారు అంజన్ కుమార్ యాదవ్.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో తనను సంప్రదించరా..? అని ఫైర్ అయ్యారు. లోకల్, నాన్ లోకల్ సమస్య ఇప్పుడే ఎందుకొచ్చింది..? అని ప్రశ్నించారు. కామారెడ్డిలో పోటీ చేసినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కడైనా పోటీ చేయొచ్చని స్పష్టం చేశారు అంజన్‌కుమార్ యాదవ్.అయితే, జూబ్లీహిల్స్ టికెట్ విషయంలో అంజన్ కుమార్ యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నామినేషన్‌కి సిద్ధం అయ్యారు అంజన్ కుమార్. బుజ్జగింపుల పర్వంలో భాగంగా ఆయనని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ వెంకటస్వామి, పలువురు నేతలు కలిశారు. ఈ క్రమంలో అంజన్ కుమార్‌తో నేతలు భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రజలు తిరగబడతారనే తెరపైకి రిజర్వేషన్ల అంశం



హనుమకొండ, అక్టోబర్ 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయకార్ రావుతీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి మోసకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని... ఇంటింటికీ గ్యారంటీ కార్డులిచ్చి మోసం చేశారంటూ మండిపడ్డారు. అబద్ధాలను కూడా నిజం చేసే మాటకారి రేవంత్ రెడ్డి అంటూ కామెంట్స్ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రేవంత్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. మంత్రుల మధ్య సమన్వయం లేదని మాజీ మంత్రి అన్నారు. వరంగల్, కరీంనగర్‌లో మంత్రులు మంత్రులే కొట్టుకుంటున్నారని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ప్రజలు తిరగపడతారని రిజర్వేషన్ల అంశం తెరపైకి తెచ్చి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాలకు రిజర్వేషన్ల హక్కు ఇవ్వడమనేది నేరమని గతంలో రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను మరిపించడం కోసం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల డ్రామా ఆడుతున్నారంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు.

# 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే

హైదరాబాద్, అక్టోబర్ 10: జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదని విమర్శించారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయ్యాని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటన్నారు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ మంత్రి అన్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు



లేక.. కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చిందంటూ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను కూడా దారుణంగా వంచించిందని అన్నారు.అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికులు సంక్షోభంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లని నిలదీవారు. మేనిఫెస్టోలో చెప్పిన ఎన్నారైల సంక్షేమ బోర్డు, గల్ఫ్ సంక్షేమ బోర్డులకు అతీ గతి లేదన్నారు. విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఇప్పటికీ దిక్కులేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి జోర్డాన్‌లో ఉన్న గల్ఫ్ కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

# ఐపీఎస్ అధికారి పూరణ్ కుమార్ ఆత్మహత్య దారుణం



హైదరాబాద్ : హర్యానా ఐపీఎస్ అధికారి వై. పూరణ్‌కుమార్ ఆత్మహత్య చేసుకోవడం దారుణమని సీపీఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అన్నారు. హర్యానాలో ఐపీఎస్ అధికారి వై. పూరణ్‌కుమార్ ఆత్మహత్య సంఘటన దేశవ్యాప్తంగా ఆవేదన కలిగించిందని పేర్కొన్నారుతిరుపతి జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు వరదయ్య పాలెం మండల కేంద్రంలో ఐదు రోజులపాటు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన నారాయణ హర్యానా ఘటనపై పత్రిక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఆ అధికారి తనపై అధికారుల నిరంతర వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. హర్యానా డీజీపీ శత్రుజిత్ కుమార్ సహా బాధ్యులపై "రోహిత్ వేములా చట్టం" ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "అధికార వ్యవస్థలో ఉన్న పీడనాత్మక, వివక్షాత్మక ధోరణులు ఈ ఘటనలో మరోసారి బయటపడ్డాయని చెప్పారు. బాధ్యులపై రోహిత్ వేములా చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే న్యాయం సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, కమిటీ ఏర్పాటు చేసి, న్యాయపరమైన విచారణ జరిపించాలని కోరారు. ఐపీఎస్ అధికారి వై.పూరణ కుమార్ కుటుంబానికి తగిన పరిహారం అందజేయాలని డాక్టర్ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

# నాడు మజ్లిస్‌తో ఎంట్రీ ఇచ్చి సంచలనం

హైదరాబాద్, అక్టోబర్ 10:జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ఇక బీజేపీ అభ్యర్థి ఎంపిక విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇప్పుడు అందరి చూపు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్?పై పడింది. కాంగ్రెస్‌లో ఉన్న బొంతురామ్మోహన్‌తో పాటు హేమాహేమీలను కాదని.. సామాజిక రాజకీయ సమీక రణాలన్నీ పక్కాగా లెక్కించి ఈయనను ఎంపిక చేశారు. అయితే వారందరినీ కాదని ఈయన్నే ఎందుకు ఎంపిక చేశారు? బీఆర్ఎస్ సిట్టింగ్ కోటకు నవీన్ యాదవ్ బీటలు వారేలా చేయ గలరా? అనే దానికి గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చిం చుకుంటున్నారు.రాత్రి నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీనియర్ నేత బొంతు రామ్మోహన్‌కు పక్కకు పెట్టింది. ఇక అభ్యర్థిత్వం కోసం పోటీ పడ్డ. మాజీ



క్రికెటర్ అజహరుద్దీన్‌ను.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎంపిక.. పోటీ నుంచి తప్పించింది.ఎవరీ నవీన్ యాదవ్.. ?పూర్తి పేరు వల్లాల నవీన్‌యాదవ్ (42). ఈయన వి చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు. బీ.ఆర్క్ (ఆర్కిటెక్చర్) చదివిన నవీన్ యాదవ్ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్నారు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు. నవ యువ ఫౌండేషన్‌ను స్థాపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నవీన్ యాదవ్ ఇప్ప టికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత.. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఈసారి కేవలం 18,817 ఓట్లతో సరిపెట్టుకున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఇక ఇటీవల సిట్టింగ్ బీఆర్ఎస్ మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో టికెట్ రేసులో ప్రధానంగా నిలిచారు నవీన్ యాదవ్. అనుకున్నట్టే చిరవకు నవీన్‌నే పార్టీ ఎంపిక చేసింది.


# కాంగ్రెస్ చెంపలేసుకుని క్షమాపణన చెప్పాల్సిందే: ఈటెల



కరీంనగర్, అక్టోబర్ 10: బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర?ంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.


# హైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ రాకెట్

హైదరాబాద్, అక్టోబరు10: ఐడీఏ బొల్లారం లోని పీఎన్ఎం లైఫ్ సైన్సెస్ కంపెనీ డ్రగ్స్ కేసులో ఈగల్ టీం అధికారుల దర్యాప్తు(శుక్రవారం) కూడా కొనసాగుతోంది. పీఎన్ఎం లైఫ్ సైన్సెస్ కంపెనీని సీజ్ చేశారు ఈగల్ టీం అధికారులు. (గురువారం) జీడిమెట్లలో సుచిత్ర క్రాస్ రోడ్డు సమీపంలో సాయి దత్తా రెసిడెన్సీ ఫ్లాట్‌పై దాడి చేశారు ఈగల్ టీం అధికారులు. రూ.72 కోట్ల విలువ చేసే 220 కిలోల ఎఫెడ్రిన్ డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నారు ఈగల్ టీం అధికారులు.ఈ డ్రగ్స్ కేసులో నలుగురు నిందితులని అరెస్టు చేయగా, మరోకరు పరారీలో ఉన్నాడు. ప్రధాన నిందితుడు శివ రామకృష్ణతో పాటు, అనిల్, వెంకట కృష్ణారావు, దొరబాబులని అరెస్ట్ చేశారు ఈగల్ టీం అధికారులు. పరారీలో ఉన్న ప్రసాద్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. 2024 డిసెంబర్ నుంచి పీఎన్ఎం లైఫ్ సైన్సెస్ కంపెనీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు శివరామకృష్ణకి గతంలో పలు కెమికల్ కంపెనీల్లో కెమిస్టుగా పని చేసిన అనుభవం ఉంది. గతంలో రెండుసార్లు డ్రగ్స్ కేసులో శివరామకృష్ణ అరెస్ట్ అయి బెయిల్‌పై విడుదలయ్యాడు. శివరామకృష్ణ తాను చేస్తున్న ఉద్యోగం మానేసి ఆక్వా బిజినెస్



చేస్తూ డ్రగ్స్ తతయారీకి ప్లాన్ చేశాడు. శివరామకృష్ణ ఇచ్చిన ఫార్ములా ఆధారంగానే అనిల్ డ్రగ్స్ తయారు చేసినట్లు ఈగల్ టీం అధికారులు చెబుతున్నారు. పీఎన్ఎం లైఫ్ సైన్సెస్ కంపెనీలో అనిల్ ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఏడో తరగతి చదివిన దొరబాబు వాల్ పెయింటర్‌గా పని చేశాడు. 2018 తర్వాత ఈస్ట్ గోదావరి నుంచి హైదరాబాద్‌కి వచ్చి పలు కంపెనీలో హెల్పర్‌గా పనిచేశాడు దొరబాబు. అయితే నిందితులని అరెస్ట్ చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. తరువాత హౌస్ కీపింగ్‌లో హోటల్ మేనేజ్ మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హోటల్‌లో మేనేజర్‌గా పనిచే శాడని. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడిం చారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫ రా చేసేవాడన్నారు. జగదీష్ గుజ్జర్‌తో కలిసి అక్రమంగా ఓపియం రవాణా, విక్రయ వ్యాపారం ప్రారంభించాడన్నారు.ఎవరికి ఎప్పుడు ఇవ్వాలి అనే విషయం లోకేష్ బరేత్‌కు జగదీష్ గుజ్జర్ చెప్పేవాడని సీపీ తెలిపారు. నిందితులు రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ట్రైన్‌లో 7 కిలోల ఓపియం, 2 కిలోల పాపీ స్ట్రా తెచ్చారన్నారు. అక్టోబర్ 10, 2025న కీసరా పోలీసు పరిధిలో పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ 1 కోటి ఉంటుందన్నారు. ప్రస్తుతం జగదీష్ గుజ్జర్ పరారీలో ఉన్నాడని.. త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు. 10 నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ అమ్మేవాళ్లు.. కొనేవాళ్లు కలిపి 403 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ కొనేవాళ్లు, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు హెచ్చరించారు.

# దేశ చరిత్రలో ఇదే తొలిసారి హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై హైకోర్ట ఇచ్చిన స్టే జీర్ణించుకోలేకపోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు.నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే ఇంత చిన్నచూపు, నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు. దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

# ఈ సీజన్‌లో రోజూ ఒక నారింజ పండును తినడం మరిచిపోకండి..!

నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ఈ సీజన్‌లో కచ్చితంగా రోజుకు ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో సహజంగానే మన శరీరంలోని ద్రవాలు త్వరగా ఆవిరైపోతుంటాయి. మూత్రం కన్నా చెమట ఎక్కువగా వస్తుంది. అయితే ఈ సమస్యను తగ్గించేందుకు, మూత్రం ఎక్కువగా వచ్చేలా చేసేందుకు నారింజ పండ్లు దోహదం చేస్తాయి. దీంతో శరీరంలోని ద్రవాలు పోకుండా ఉంటాయి. అలాగే వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లి పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

**రోగ నిరోధక శక్తికి..**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడుతున్నవారు నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది.



నారింజ పండ్లలో ఉండే విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా ఉండి ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. సినీ తారలు చాలా మంది నారింజ పండ్లను రోజూ తింటారు. అందుకనే వారు వృద్ధాప్య వచ్చినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. కాబట్టి మీరు కూడా ఎల్లప్పుడూ యవ్వ నంగా కనిపించాలంటే నారింజ పండ్లను తింటుండాలి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

ఈ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా అజీర్తి సమస్య తగ్గుతుంది. భోజనం చేశాక కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. అలాంటి వారు నారింజ పండ్లను తింటుండాలి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ పండ్లను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. మలబద్ధకానికి కూడా నారింజ పండ్లు చక్కని ఔషధంలా పనిచేస్తాయి. మలబద్ధకం ఉన్నవారు నారింజ పండును రోజుకు ఒకటి తింటుంటే ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తుంది. గాయాలు లేదా పుండ్లు అయిన వారు రోజుకు ఒక నారింజ పండును తింటుంటే త్వరగా వాటిని మానేలా చేయవచ్చు

**అధిక బరువు తగ్గేందుకు..**


అధిక బరువును తగ్గించేందుకు కూడా నారింజ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. అలాగే ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గవచ్చు. నారింజ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కణజాలాన్ని రక్షిస్తాయి. వ్యాధుల బారిన పడకుండా చూస్తాయి. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఎందుకంటే నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఈ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. ఇలా నారింజ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీరు సరిగ్గా నిద్రించడం లేదని అర్థం..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయా లి. సమయానికి నిద్రించాలి. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉం టుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతో పాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయాలి. సమయా నికి నిద్రించాలి. రోజుకు తగినన్ని గంటల పాటు నిద్రపోవాలి. అప్పుడే మనం అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. కానీ ప్రస్తుతం నడుస్తున్న ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా చాలా మంది నిత్యం అనేక సంద ర్భాల్లో ఒత్తిడి ని ఎదుర్కొంటూ సరిగ్గా నిద్ర పోవడం లేదు. దీంతో అనేక జీవనశైలి వ్యాధులు వస్తున్నాయి. అధికంగా బరువు పెరుగుతున్నారు. టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల బారిన పడుతున్నా రు. వీటిన్నింటికీ ప్రధాన కారణం నిద్రలేకపోవడ మే అని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా చెబుతున్నారు. ఈ క్రమంలోనే మనం సరిగ్గా నిద్రించకపోతే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా నిద్రసరిగ్గా పోవడం లేదని అర్థం చేసుకోవచ్చు.

**తీవ్రమైన అలసట..**

ముందు రోజు రాత్రి సరిగ్గా నిద్రలేకపోతే ఉదయం నిద్ర లేచిన వెంటనే అలసటగా ఉంటుంది. చిన్న పని చేసినా అలసిపోయినట్లు నీరసంగా మారిపోతారు. నిద్ర సరిగ్గా లేదని చెప్పేందుకు ఇది ప్రధాన లక్షణం. అలాగే సరిగ్గా నిద్రించకపోతే మెదడు మొద్దుబారిపోయినట్లు అవు తుంది. దీంతో జ్ఞాపకశక్తి తగ్గుతుంది. ఏ పని మీద ఏకాగ్రత ఉండదు. బద్ధకంగా అనిపిస్తుం ది. ఏ పని కూడా చేయాలనిపించదు. సరిగ్గా నిద్రించకపోతే హార్మోన్లపై ప్రభావం పడుతుం ది. ఇవి డిప్రెషన్‌ను కలిగిస్తాయి. సరిగ్గా నిద్రలేక పోతే ఆ రోజంతా విచారంగా, మూడీగా ఉంటా రు. ఏదో కోల్పోయినట్లు దిగులుగా ముఖం పెడతారు. విచారంతో ఇబ్బ ందిపడతారు.



**ఆహారాన్ని అతిగా తినడం..**

నిద్ర సరిగ్గా లేని వారు ఆహారం అధికంగా తింటారని వైద్యులు చెబుతున్నారు. మీరు కూడా ఆహారాన్ని అతిగా తింటున్నారేమో చెక్ చేసు కోండి. ఇందుకు నిద్రలేమిని ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇలా జరిగితే అధికంగా బరువు పెరుగుతారు. అనేక ఆరోగ్య సమస్యలు వస్తా యి. దీంతో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. సరిగ్గా నిద్రలేకపోతే దాని ప్రభావం మన శరీర రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. రోగ నిరోధక శక్తితగ్గుతుంది. రోగ నిరోధక వ్యవ స్థ బలహీనంగా మారుతుంది. దీర్ఘకాలంగా ఇది జరిగితే తరచూ దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. అవి అసలు ఒక పట్టాన తగ్గవు. ఈలక్షణాలన్నీనిద్రలేమినిసూచిస్తాయి.

**కళ్ళపై ప్రభావం..**

సరిగ్గా నిద్రించకపోతే వాహనాలను డ్రైవింగ్ చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. రోడ్డు మీద ధ్యాస ఉండదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. సరిగ్గా నిద్రించని ప్రభా వం కళ్లపై కూడా పడుతుంది. అలాంటి వారికి కళ్లు మసకగా కనిపిస్తుంటాయి. సరిగ్గా నిద్రిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. సరిగ్గా నిద్రలేని వారు ఆహారం అధికంగా తీసుకుని బరువు కూడా పెరుగుతారు. ఇది షుగర్ వ్యాధి కి కూడా కారణం అవుతుంది. కనుక మనం రోజూ తగినన్ని గంటల పాటు కచ్చితంగా నిద్రించాలి. రాత్రి 10 గంటల వరకు నిద్రించి ఉదయోం 5 లేదా 6 గంటలకు నిద్ర లేవాలి. తరువాత వ్యాయామం చేయాలి. అనంతరం మీకు కావల్సిన పనులను చేసుకోవచ్చు. ఇలాంటి

# మీ శరీరం ఈ లక్షణాలను తెలియజేస్తుందా..? అయితే పొటాషియం లోపం ఉన్నట్లే..!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవా లని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అన్ని పోషకాలు సక్రమంగా లభిస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. పోషకాల లోపం వస్తే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. ఇక మన శరీరానికి అవసరం అయిన ముఖ్యమైన పోషకాల్లో ఒకటైన పొటాషియం లోపిస్తే కూడా శరీరం పలు సంకేతాలను సూచిస్తుంది. దాన్ని బట్టి పొటాషియం లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

**ద్రవాలు సమతుల్యంలో..**


పొటాషియం మన శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. శరీరంలో రక్త సరఫరా ను మెరుగు పరుస్తుంది. ఇది లోపిస్తే ఆయా పనులకు ఆటంకం ఏర్పడుతుంది. పొటాషియం స్థాయిలు శరరీంలో తక్కువగా ఉంటే కండరాల్లో అసౌకర్యం ఏర్పడుతుంది. కండరాలు దృఢంగా, గట్టిగా మారుతాయి. ఆ ప్రాంతం మీద చేతితో టచ్ చేస్తే స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. శరీరంలో పొటాషియం స్థాయిలు తగ్గితే తీవ్రమైన అలసట, నీరసం కనిపిస్తాయి. చిన్న పని చేసినా విపరీతమైన అలసట వస్తుంది. బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది. పొటాషియం లోపం ఉంటే కండరాలు బలహీనంగా మారుతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోతుంటాయి. దీంతో నొప్పి విపరీతంగా ఉంటుంది.

**రక్త సరఫరాకు..**

పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను నియంత్రిస్తుంది. పొటాషియం తగినంతగా లేకపోతే రక్త సరఫరాపై నియంత్రణ ఉండదు. దీంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలి. అలాగే పొటాషియం తక్కువగా ఉంటే కొందరికి మలబద్ధకం సమస్య కూడా వస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరగదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం ఏర్పడుతాయి. మలబద్ధకంతో ఇబ్బందులు పడుతుంటారు. పొటాషియం లోపం వల్ల శరీరంలో కొన్ని భాగాలపై టచ్ చేస్తే కొందరికి స్పర్శ లేనట్లు అనిపిస్తుంది.

**షుగర్ లాంటి లక్షణాలు..**

షుగర్ బారిన పడిన వారికి తరచూ దాహంగా అనిపించడం, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం వంటి సమస్యలు వస్తాయన్న సంగతి తెలిసిందే. అయితే పొటాషియం లోపం ఉన్నా




కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. కనుక దీన్ని షుగర్ కావచ్చని కొందరు అనుమానిస్తారు. అయితే షుగర్ టెస్ట్ చేయిస్తే అసలు విషయం తెలిసిపోతుంది. ఒక వేళ షుగర్ లేకున్నా ఈ లక్షణాలు కనిపిస్తుంటే దాన్ని పొటాషియం లోపంగా అనుమానించాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. పొటాషియం లోపం వల్ల శ్వాసకకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఊపిరితిత్తులు ఇబ్బందులకు గురవుతాయి. అందుకనే శ్వాసకు సమస్యగా ఉంటుంది. ఇక పొటాషియం మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది. అరటి పండ్లు, నారింజ, పాలకూర, చిలగడదుంపలు, అవకాడో, బీన్స్, పెరుగు, చేపలు, ఆలుగడ్డలు, టమాటాలు వంటి ఆహారాల ను తింటుంటే పొటాషియం లోపం నుంచి బయటపడవచ్చు.

# శనివారం రోజున పొరపాటున ఈ 7 పనులు చేస్తే.. జీవితంలో కష్టాలకు వెల్కం చెప్పినట్లే..



జ్యోతిషశాస్త్రంలో శనీశ్వరుడు కర్మ ప్రదాత. న్యాయాధిపతిగా పేర్కొంది. జ్యోతిషశాస్త్రంలో శనిశ్వరుడిని అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణిస్తారు. శని దేవుడు మంచి చెడుల ఆధారంగా ఫలితాలను ఇస్తాడు. అయితే అదే సమయంలో కొన్ని పనులు చేస్తే చాలా కోపంగా ఉంటాడు. అటువంటి పరిస్థితిలో శనీశ్వరుడు ఆగ్రహాన్ని ఎదుర్కోకూడదను కుంటే.. కొన్ని ముఖ్యమైన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇలా చేయడం వల్ల జీవితంలో వచ్చే కొన్ని సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. హిందూ మతంలో వారంలో ఒకొక్క రోజు ఒకొక్క దేవుడికి అంకితం చేశారు. శనివారం సూర్య భగవానుడి కుమారుడు శనీ శ్వరుడు రోజుగా పరిగణించబడుతుంది. శనీశ్వ రుడు కర్మలను అనుసరించి శిక్షలను ఇచ్చే న్యాయ దేవుడు అని చెబుతారు. శని దేవుడు కర్మ ఆధారిత గ్రహం. అయితే శనీశ్వరుడు అనుగ్రహం కొన్ని పనులు చేయడం వలన కలిగితే.. అంటే కష్టపడి పనిచేసి వ్యక్తుల పట్ల, పేదలకు సహాయం చేవారి పట్ల శనీశ్వరుడు అనుగ్రహం చూపిస్తాడు. అదే సమయంలో ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసా రంగా ప్రవర్తిస్తే.. శని దేవుడు కూడా అతన్ని శిక్షిస్తాడు. ముఖ్యంగా శనివారం రోజున కొన్ని పనులు చేస్తే శనీశ్వరుడికి కోపం వస్తుంది.. అటువంటి వ్యక్తుల జీవితంలో కష్టాలను కల్పిస్తాడు. ఈ రోజు శనివారం రోజున పొరపాటున కూడా చేయకూడని పనులు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..


**గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించవద్దు**

హిందూ మత గ్రంథాలలో శనివారం గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించడం నిషేధించబడింది. శనివారం గడ్డం, జుట్టు, గోళ్లు కత్తిరించుకుంటే శని దేవుడు కోపగించుకుంటాడని నమ్మకం. శనివారం ఈ పని ఎవరు చేసినా, శనీశ్వరుడు వారిని ఇబ్బంది పెడతాడు.

**కూతురిని అత్తమామల ఇంటికి పంపకండి.**

శనివారం నాడు తల్లిదండ్రులు తమ కూతురిని అత్తారింటికి పంపకూడదని నమ్ముతారు. శనివారం రోజున కూతురును అత్తమామల ఇంటికి పంపితే..ఆమె వైవాహిక జీవితం బాగా ఉండదని..భార్యాభర్తలు మధ్య వివాదాలు ఏర్పడి విడిపోవడానికి దారితీస్తుందని అంటారు.

# ఖర్జూరాలు, నెయ్యిని కలిపి తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ పండ్లతో పలు రకాల డ్రింక్స్‌ను కూడా తయారు చేసి తాగుతుంటారు. అయితే ఖర్జూరాలను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ పండ్లను రోజూ 3 చొప్పున తీసుకుని నెయ్యిలో ఒక రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. ఖర్జూరాలను ఈ విధంగా తీసుకోవడం వల్ల పలు వ్యాధులు నయమవడమే కాదు, పోషణ కూడా లభిస్తుందని చెబుతున్నారు.

**హార్మోన్ సమస్యలకు..**

ఖర్జూరాల్లో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటా యి. అలాగే నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు లు ఉంటాయి. అందువల్ల ఈ రెండింటిని కలిపి తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తు ంది. దీంతో యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పని చేస్తారు. ఎక్కువ సేపు ఉన్నా అలసట రాదు. ఎంత పని చేసినా అలసిపోకుండా ఉంటారు. నీరసం, నిస్సత్తువ దరి చేరవు. ఉదయం నిద్ర లేవగానే నీరసంగా ఉంటుందని భావించే వారు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచే సుకోవచ్చు. ఖర్జూర పండ్లలో ఉండే సహజసి ద్ధమైన చక్కెరలు హార్మోన్లను నియంత్రి స్తాయి. అందువ ల్ల హార్మోన్ సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నెయ్యి లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు హార్మోన్లు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో హార్మోన్ల సమస్యలు ఉన్నవారు ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.

**రక్తహీనత తగ్గుతుంది..**

ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే శరీరం ఐరన్‌ను అధికంగా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఖర్జూరాలు, నెయ్యి మిశ్రమం మన చర్మానికి అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు కనబడవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ఖర్జూరాల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. వీటిని నెయ్యితో కలిపి తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

ఖర్జూరాలలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ శరీరానికి పోషకాలు అందేలా చూస్తుంది. నెయ్యితో కలిపి వీటిని తినడం వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. నెయ్యి సహజ సిద్ధమైన లాక్సేటివ్ గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. నెయ్యి, ఖర్జూరాల మిశ్రమం గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరాల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే బీపీ నియంత్రణలోకి వచ్చి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా ఈ రెండింటి మిశ్రమంతో ఎన్నో లాభాలు కలుగుతాయివీ

# అంజీర్ పాలను రోజూ తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను నేరుగా తినలేరు. కనుక వీటిని నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. అయితే ఇలా కూడా వద్దనుకునే వారు వీటిని పేస్ట్‌లా చేసి పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఇలా అంజీర్ కలిపిన పాలను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పాలు మనకు శక్తినిచ్చే సహజసిద్ధమైన డ్రింక్‌లా పనిచేస్తాయి. అంజీర్ పాలను తాగడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు. అంజీర్ పాలలో అనేక పోషకాలు సైతం ఉంటాయి.

**ఎముకలు, దంతాల ఆరోగ్యానికి..**

అంజీర్ పాలలో క్యాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. అంజీర్ పాలను తాగడం వల్ల ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోజూ ఈ పాలను సేవిస్తుంటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అంజీర్ పాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ పాలలో లభిస్తాయి. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు ఈ పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.



**జీర్ణ వ్యవస్థకు..**

అంజీర్ పాలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో అజీర్తి ఉండదు. మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పాలను తాగడం వల్ల రోజూ సుఖ విరేచనం అవుతుంది. టాయిలెట్‌లో గంటల తరబడి గడపాల్సిన అవసరం ఉండదు. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. అంజీర్ పాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరా మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

అంజీర్ పాలలో చక్కెర కలపకుండా తాగవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. పైగా ఈ పాల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అంటే ఈ పాలను తాగితే షుగర్ లెవల్స్ పెరగవు సరికదా ఈ పాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. కనుక డయాబెటిస్ ఉన్న వారికి ఈ పాలు ఎంతో మేలు చేస్తాయి. షుగర్ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు పొందవచ్చు. అధిక బరువు ఉన్నవారికి కూడా అంజీర్ పాలు మేలు చేస్తా యి. బరువు తగ్గేందుకు ఈ పాలు ఉపయో గపడతాయి. కొవ్వు తీసిన పాలలో అంజీర్‌ను వేసి మరిగించి తాగితే మంచిది. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఇలా అంజీర్‌ను పాలలో వేసి మరిగించి తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# ఇంద్రాది దేవతల దుస్థితిని చూసిన ఇతర దేవతలు ఏం చేశారంటే.

పారిజాత పువ్వులను కోస్తూ ఇంద్రాది దేవతలంతా శ్రీహరి నిర్మాల్యాన్ని తొక్కి కుంటివారుగా మారిన కథ గురించి తెలుసుకున్నాం కదా. వారంతా తమ వాహనాలు సైతం కదలకపోవడంతో స్వర్గానికి పోలేక అక్కడే ఉండిపోయారు. ఇంతలో సత్రజిత్తు పుష్పవాటికకు వచ్చాడు. అక్కడ కుంటివారై కదల్లేని స్థితిలో ఉన్న ఇంద్రాది దేవతలను చూసి ఆశ్చర్యపోయాడు. మీరు కేవలం పారిజాత పూల కోసం వచ్చి ఇటువంటి దురవస్థకు లోనవడం ఆశ్చర్యంగా ఉందనడంతో దేవతలంతా సిగ్గుతో తలవంచుకున్నారు. ఇక తాను చేసేదేమి లేక సత్రజిత్తు తన కుటీరానికి వెళ్లిపోయాడు. కానీ దేవతలు మాత్రం ఆకలికి అలమటిస్తూ కుంటివాళ్లుగా మరి నరకయాతన పడసాగారు. ఇలాగే ఒక్కరోజు కాదు.. 10 రోజులు గడిచింది. ఆహారం లేక దేవతలు క్రుంగి కృశించి మూర్ఛపోయారు. అప్పుడు దేవతలకు కలిగిన ఈ దురవస్థను చింతించిన సత్యజిత్తు పారిజాత వృక్షం దగ్గరకు వెళ్లాడు. దాని కింద ఉన్న విష్ణు నిర్మాల్యాన్ని శుభ్రంగా తుడిచాడు. అనంతరం దేవతల దురావస్థను తొలగించడం కోసం తన భార్యతో కలిసి ఉపవాసం చేసాడు. స్వర్గంలో మిగిలిన దేవతలంతా ఇద్రాది దేవతలను వెదుకుతూ భూలోకానికి వచ్చారు. సత్యజిత్తు పుష్పవాటికకు వచ్చి ఇంద్రాది దేవతల దువస్థను



చూసి ఆగ్రహంతో పారిజాత వృక్షాన్ని పెకలించారు. కానీ ఎంత బలం ఉపయోగించి నా పారిజాత వృక్షాన్ని మాత్రం కదపలేక పోయారు. ఆ తరువాత ఏం జరిగిందో తదుపరి కథనంలో తెలుసుకుందాం.

# రేవంత్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన ఒకే ఒక్కడు

- ప్రభుత్వ వ్యూహాన్ని దెబ్బతీసిన మాధవరెడ్డి
- ఎవరీ బుట్టం గారి మాధవరెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10:** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించి మూడు జిల్లా నీళ్ళు తాగించిన బుట్టగారి మాధవరెడ్డి పేరు తెలంగాణ రాష్ట్రంలో మారు మోగిపోతుంది. కాంగ్రెస్ పార్టీ దూర దృష్టి లేక లోతైన అవగాహన లేక సెల్ఫ్ గోల్ కొట్టుకున్నట్లు అయింది హైకోర్టు స్టే. ప్రభుత్వ యంత్రాంగంలో ఐఏఎస్ ఐపీఎస్ న్యాయ నిపుణులను కలిగి ఉన్న ప్రభుత్వం దుందుడుకు చర్య వల్ల అభాసు పాలయింది. అతి విశ్వాసంతో బొక్క బోర్ల పడ్డది. ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత మూట కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు 42 శాతం బీసీల రిజర్వేషన్ తో తేలిపోయింది. శాస్త్రీయత లేని అమెండ్మెంట్ కమిషన్ నివేదిక, ఎంపారికల్ డాటా వల్ల నవ్వుల పాలు అయింది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళుతుందా పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తుందా లేక హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఆగుతుందా అనేది ప్రశ్నర్థకంగా మారింది.

**ఎంతపని చేశావ్ మాధవన్నా..**

ఎంత పని చేశావు మాధవ్ అన్న...అంటూ బీసీ సంఘాలు ఓ వైపు, ప్రభుత్వ వర్గాలు మరోవైపు, రాజకీయ పార్టీలు ఇంకో వైపు తలలు పట్టుకునేలా చేసిన వ్యక్తి ఓ సామాన్యుడు, సామాజిక కార్యకర్త ఆందోళన తాజాగా ఇంతటి పరిణామాలకు దారితీసింది. అగ్ర వర్ణాల్లోనూ అనేక మంది పేదలున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వారికి కూడా న్యాయం జరగాలన్నది ఆయన బలమైన ఆకాంక్ష.

**రెడ్డి జాగృతి ద్వారా పోరాటం:**

ఈ క్రమంలోనే రెడ్డి జాగృతి అనే వ్యవస్థను నెలకొల్పి పోరాటం మొదలు పెట్టాడు. ఆయన వేసిన ఒక్క పిటీషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. ఇంతటితో ఆగదని, కులాలకు, మతాలకు అతీతంగా పేద వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు ఉండేలా పోరాటం కొనసాగిస్తాయని ఆయన స్పష్టం చేస్తున్నారు.




స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ.. రేవంత్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని వ్యతిరేకిస్తూ.. బుట్టగారి మాధవరెడ్డి హైకోర్టులో ధాఖలు చేసిన పిటీషన్ రాష్ట్రమంతా రాజకీయ రాద్ధాంతం సృష్టిస్తోంది.

**ప్రభుత్వ వ్యూహానికి దెబ్బ:**

ప్రభుత్వ వ్యూహానికి దెబ్బ తగిలింది. బీసీ సంఘాలకు షాక్ తగిలేలా చేసింది. ఇదే అంశంపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో రాజకీయ పార్టీలకు ఇరకాటంలో పడేసింది. క్షేత్రస్థాయి వరకూ వెళ్లిన ఈసీ కసరత్తుకు బ్రేక్ పడింది. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో బుట్టగారి మాధవ రెడ్డి ఈ పేరు ఒక్కసారిగా పెద్ద చర్చకు కారణమైంది. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికల సమయంలో వ్యవస్థను సవాల్ చేస్తూ ఎన్నికల ప్రక్రియను నిలిపివేయించిన ఘటనతో ఆయన పేరు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎవరీ మాధవరెడ్డి? ఆయన బ్యాక్ గ్రౌండ్ ఏంటి? అనే అంశం తాజా పరిణామాల క్రమంలో అత్యంత ఆసక్తిగా, చర్చనీయాంశంగా మారింది.

**వివరాల్లోకి వెళితే:**

మాధవ రెడ్డి.. ఆయన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. తార్నాకలోని విశ్వ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్, అనంతరం రామంతాపూర్ క్రాంతి డిగ్రీ కాలేజీలో డిగ్రీ పట్టా పొందారు.

**మలి దశ ఉద్యమంలో తన వంతు పాత్ర:**

2006లో తెలంగాణ ఉద్యమం ఉధృతమవుతున్న సమయంలో ఆయన ప్రజా సమస్యల కోసం వీధుల్లోకి వచ్చి పోరాడారు. రాస్తారోకోలు, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి కీలక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించారు. ఈ పోరాటాల్లో ఆయనపై 56 కేసులు నమోదవ్వగా, ఆరు సార్లు జైలుకూ వెళ్లారు.

**సామాజిక సేవ పట్ల అంకితభావం**

అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గలేదు. తెలంగాణ సాధన తన కర్తవ్యమని నమ్మి చివరి వరకు పోరాడారు. ఉద్యమం తర్వాత కూడా మాధవ రెడ్డి సామాజిక సేవ పట్ల తన అంకితభావాన్ని కొనసాగించారు. 2016లో రెడ్డి జాగృతి సంస్థను స్థాపించి, తెలంగాణ వ్యాప్తంగా రెడ్డి సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు.

**సమాన హక్కుల కోసం పోరాటం:**

విద్య, ఉపాధి, ఆర్థిక స్థితి, సామాజిక న్యాయం వంటి అంశాల్లో సమాన హక్కులు రావాలని ఆయన ఎప్పటికప్పుడు డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగం అందరినీ సమానంగా చూడాలి.. అప్పుడు అది ప్రజా రాజ్యాంగం అవుతుంది.. లేకపోతే తరగతి రాజ్యాంగంగా మిగిలిపోతుంది అనే ఆయన మాటలు ప్రజల్లో చైతన్యం కలిగించాయి. 2020లో దుబ్బాక ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గుర్తింపు తెచ్చుకున్నారు.


**రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు:**

ప్రజల హక్కులు కాపాడటమే తన లక్ష్యమని మాధవ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన రెడ్డి జాగృతి ద్వారా విద్యార్థులు, రైతులు, ఉద్యోగార్థుల కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు, పేద విద్యార్థులకు విదేశీ విద్యా స్కాలర్‌షిప్‌లు, 60 ఏళ్లు నిండిన వృద్ధులకు గౌరవ వేతనం, రైతు మరణాలపై ఎక్స్‌గ్రేషియా లాంటి పథకాలను ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం

- న స్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :** హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం
ప్రభుత్వం తరుపున బలమైన వాదనలు వినిపించడం జరిగింది
ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేసి కేబినెట్ ఆమోదించి, శాసన సభలో చట్టం చేసి గవర్నర్ గారికి పంపడం జరిగింది..2018 పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేశాం
స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుండి రావాల్సిన నిధులు రావడం లేదు.
హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం
సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్
బి ర్ స్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలి..
మా నాయకుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మరియు దామోదర్ రాజనర్సింహ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని తెలిపారు.

## రాష్ట వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ని కలిసిన అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10.** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మన ప్రియతమా నాయకులు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ని కలిసిన అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అల్లాదుర్గం మండలం కు సంబంధించిన సమస్యలను వివరించడం జరిగింది.

# అడ్డా పైనే ఉన్న..సంపాదన సున్నా
# ఉచిత ప్రయాణంతో ఆటోవాలా స్పీడ్ కు బ్రేక్

- గిరాకి లేక డ్రైవర్ల విలవిల
- అప్పు కట్టలేక అవస్థలు
- భారంగా కుటుంబ పోషణ
- ఆటోలు అమ్ముకుంటున్న డ్రైవర్లు
- పాలకులు పట్టించుకోవాలని వినతి

**కామారెడ్డి, బాన్సువాడ, అక్టోబర్ 10:** గులాబీ పార్టీ ప్రభుత్వ హాయంలో రయ్యు.. రయ్యున తిరిగే ఆటోల స్పీడుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బ్రేక్ పడింది. దినమంతా కిటకిటలాడే ఆటో స్టాండ్ లలో ప్రయాణికుల జాడే కనిపించకుండా పోయింది. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తేవడంతో ఆటోవాలాల ఆదాయానికి గండి పడింది. పొద్దంతా అడ్డాలో కూసున్న.. సంపాదన మాత్రం సున్నా గా మారింది. తెలంగాణలో ఆటో రిక్షా కార్మికుల పరిస్థితి ఇలా ఉంటే, ఆంధ్రప్రదేశ్లో మాత్రం అక్కడి ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రతి ఆటో రిక్షా కార్మికుడికి 15వేల రూపాయల చొప్పున వారి వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు ప్రకటించడం పై ఇక్కడి ఆటో రిక్షా సంఘాల్లో ఆందోళన మొదలైంది. తమ కూడా ఆంధ్రాలో ఇస్తున్నట్లుగా తెలంగాణ ఆటో రిక్షా కార్మికులకు దీపావళి కానుక అందించాలంటూ వారి నుండి డిమాండ్ తెరపైకి వస్తుంది. కాగా, గతంలో ఆటోలు మహిళలతోనే నిండుగా కనిపించేవి. ప్రస్తుతం మహిళా ప్రయాణికులు అందరూ ఆధార్ కార్డుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుండడం వల్ల ఆటోలలో మహిళల సందడి లేకుండా ఉంది. నిజానికి పల్లె నుండి పట్టణానికి రావాలన్న, పట్టణవాసులు మార్కెట్లో ఏదైనా ఖరీదు చేయాలన్న ఆటోలను మహిళల ఆశ్రయించే పరిస్థితి ఉండేది. దీంతో ఆటోవాలాలు రోజుకు 1000 నుండి 1500 రూపాయల వరకు సంపాదించుకునేవారు. ఆర్టీసీ బస్టాండ్ ల ముందు ఆటో అడ్డాలు ఉండటం వల్ల ప్రయాణికులు దూర ప్రాంతాల నుండి వచ్చిన, సమీపంలో ఉన్న పల్లెలకు వెళ్లాలన్న ఆటోలోనే ప్రయాణం చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులను మాత్రమే ఆశ్రయిస్తున్నారు. చివరకు పట్టణంలోని మార్కెట్ కు వెళ్లాలన్న బస్సులోనే ప్రయాణం సాగిస్తున్నారు. దీనివల్ల ఆటోవాలాలకు గిరాకీ లేక



ఆదాయం పూర్తిగా సన్నగిల్లింది. చదువుకున్న, చదువుకోకపోయినా డ్రైవింగ్ శిక్షణ పొంది ఆటోలను కొనుగోలు చేసి జీవనం సాగించేవారు. నెలసరికిస్తులతో ఆటోలను కొనుగోలు చేసి నడుపుకుంటూ క్రమంగా బాకీ ని తీర్చుకుని అవకాశం వారికి ఉండేది. ఆటో నడవకపోగా, ఆశించినంతగా ఆదాయం సమకూరకపోవడంతో వాహన బాకీ ని తీర్చలేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. నెలసరి కిస్తూ కట్టలేదని ఫైనాన్స్ యజమానులు ఆటోలను లాకెళ్లే పరిస్థితి దాపురించింది. ఇటు ఆటో లేక, చేతినిండా పని లేక ఇంతకాలం హాయిగా బతికిన ఆటోవాలాల జీవనం దుర్భరంగా మారింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో వేలకొలది ఆటోలు నడుస్తున్నాయి. చాలా కుటుంబాలు ఆటో డ్రైవింగ్ పై ఆధారపడి ఉన్నాయి. ఉచిత ప్రయాణం పేరిట మహిళా ప్రయాణికులకు ప్రభుత్వం సానుకూల ధోరణితో వివరించినప్పటికీ, చర్య ప్రభావం ఆటోవాలాల బ్రతుకులపై పడింది. పొద్దంతా అడ్డాలో కూర్చుండి నిరీక్షించిన కేవలం 200 నుండి 500 వరకు కూడా సంపాదించలేకపోతున్నామని ఆటోవాలాలు ఆందోళన చెందుతున్నారు. పాలకులు ఆటోవాలాల విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉందంటూ మేధావులు పేర్కొంటున్నారు. మహిళలకు లాభం చేసి.. ఆటో రిక్షా వాళ్లకు నష్టం చేయడం ఎంత మటుకు సమంజసం అన్న వాదన సైతం వినిపిస్తోంది. ఆటో రిక్షా వారి జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారికి కూడా తగు న్యాయం చేస్తే బాగుంటుందన్న డిమాండ్ తెరపైకి వస్తుంది.

**అప్పు కట్టలేక ఆటో అమ్ముకున్న... ఆటో మౌల**

ఆటో రిక్షాకు గిరాకీ లేక, ఆశించిన విధంగా ఆదాయం రాక అప్పు కట్టేందుకు ఆటో అమ్ముకునే పరిస్థితి దాపురించిందని బాన్సువాడ ఆటో డ్రైవర్ మౌలా ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో అమ్ముకొని జీవనోపాధి కోసం వెతికి పరిస్థితి ఏర్పడిందని వాపోయాడు. ఉచిత ప్రయాణం అమల్లోకి రాకముందు రోజువారీగా 1000 నుండి 1500 రూపాయలు ఆటో నడుపుకుంటూ సంపాదించే వాడినని, ప్రస్తుతం ఆటో నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆందోళన చెందాడు. పాలకులు ఆటో రిక్షా వారి బతుకులపై కూడా ఆలోచించి వారి మేలు కోసం తక్షణ చర్యలు చేపట్టాలని మౌలా డిమాండ్ చేశారు. తనే కాకుండా అడ్డాలో ఉన్న చాలామంది ఆటో డ్రైవర్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉందన్నారు. ప్రతి డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కాలం వెళ్ళదీస్తున్నారని పేర్కొన్నారు.

**ఆడోళ్లకు లాభం, మాకు నష్టమా... ఆటో డ్రైవర్ దత్తు**

ప్రభుత్వం ఉచిత ప్రయాణం పేరిట పథకాన్ని అమల్లోకి తీసుకు రావడంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని, మహిళలకు లాభం చేకూర్చి పాలకులు ఆటో డ్రైవర్ల బతుకులను దయనీయంగా తయారు చేశారని బాన్సువాడ ఆటో డ్రైవర్ దత్తు ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడ్డ డీజిల్ ఖర్చు ఫోను 200 కు పైన మిగలడం లేదని వాపోయాడు. 200 రూపాయలతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని దిగులు వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు కూడా ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ రూపంలో అందించినట్లయితే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశాడు. ఏదేమైపోయినప్పటికీ మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్ల కలలను కల్లలు చేసింది. పిల్లాపాపలతో హాయిగా సాగిపోతున్న వారి కుటుంబాలను ఆర్థికంగా చిన్న భిన్నం చేసిందని చెప్పవచ్చు. పిల్లలను చదువుపించుకోలేక, వారి బాగోగులు చూడలేక ఆటో డ్రైవర్లు అపసోపాలు పడే పరిస్థితి నెలకొంది. ఆటో రిక్షా అనే సర్వస్వం అని నమ్మిన వారికి పాలకులు తీసుకున్న నిర్ణయం ఆటో వాలాల ఆదాయానికి భారీగా గండి కొట్టిందని చెప్పవచ్చు. ఆటో రిక్షా కార్మికుల విషయంలో ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న భావన మేధావుల్లో వ్యక్తం అవుతుంది.


## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక దివ్యాంగుల పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు పండ్లు పంపిణీ






**గురజాల :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురజాల మండల న్యాయ సాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గురజాల హై స్కూల్ నందు నిర్వహించబడుతున్నభవిత మానసిక దివ్యంగుల పాఠశాల ఏర్పాటు చేయబడిన కార్యక్రమం లో గురజాల సీనియర్ సివిల్ జడ్జి యలమంచిలి శ్రీనివాస్ రావు హాజరై సంబందించిన చట్టాలపై మాట్లాడి, స్కూల్ నిర్వహణ, అవసరత ల గురించి తెలుసు కొని, వీల్ చైర్స్ మరియు వినికిడి యంత్రంపరికరాలు వచ్చే విదంగా సంబంధిత అధికారులకు సూచన జరిచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో గురజాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చీతిరాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కత్తి చలమరాజు,, సీనియర్ న్యాయవాది షేక్ జానిభాష, మరియు న్యాయ సేవధికారాసంస్థ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయ ,మరియు సిబ్బంది, పాల్గొన్నారు విద్యార్థుల కు బిస్కెట్ లు, పండ్లు పంచి పెట్టారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాయి అమ్మవారి ప్రతిష్ఠాపన వేడుకలు





**సిద్దిపేట జిల్లా అక్టోబర్ 10 :**
సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో గల ప్రధాన గ్రామదేవత అయిన శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల, భూలక్ష్మి దేవి) ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. మహోత్సవం సందర్భంగా పలు పవిత్ర పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ విశిష్ట వేడుకల్లో భాగంగా గవ్యాంత పూజలు,
ఆవాహిత దేవతా పూజలు, మరియు మూలమంత్ర అధివాస హోమం నిర్వహించబడి భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్య్ర కమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ బొడ్రాయిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.పూజా సమయాల్లో భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఎర్రోళ్ల విజ్జయ్య గారి అకాల మరణం బాధాకరం

- విచారం వ్యక్తం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా అక్టోబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ డా,, ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మరణం బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని గంగాపూర్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సీనియర్ నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, కూర మాణిక్యరెడ్డి, సోలిపేట సతీష్ రెడ్డి గార్లతో కలిసి డా: ఎర్రోళ్ల శ్రీనివాస్ ను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ట్యాంకును తీయండి.. ప్రమాదాన్ని ఆపండి

- బిజెపి నేత కొనాల గంగారెడ్డి

**బాన్సువాడ, అక్టోబర్ 10:** బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ చౌరస్తాలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలమైపోయినప్పటికీ మునిసిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని బాన్సువాడ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందో కూడా తెలియని పరిస్థితిలో ఉండడంతో అటువైపుగా వెళ్లేందుకు కాలనీవాసులు భయపడుతున్నారని చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, వాటర్ ట్యాంక్ శిథిలమైన విషయాన్ని పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఏమాత్రం చర్యకు పూనుకోకపోవడం విడ్డూరకరమని ఆయన మండిపడ్డారు. వెంటనే ట్యాంకును తొలగించి ప్రమాదాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ విషయమై కాలనీవాసులు, తమ దృష్టికి తీసుకురాగా చాలాసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఆ ట్యాంకును తొలగించలేదన్నారు.ఆ వాటర్ ట్యాంకు ఎప్పుడు కూలిపోతుందని సంగమేశ్వర కాలనీకి వెళ్లే రోడ్డు పక్కనే ఈ ట్యాంక్ ఉండడంతో సంగమేశ్వర కాలనీ ప్రజలు భయం గుప్పెట్లో వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.కావున ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి ఆ ట్యాంకులు తొలగించి నూతనంగా మరో ట్యాంకులు నిర్మించాలని బిజెపి



నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనల గంగారెడ్డి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్స్ తృప్తి ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్ పట్టణ ఉపాధ్యక్షులు అనిల్ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్ హనుమాన్ యాదవ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనేతర పనులు మాతో కాదు

## ఎంఈఓ కు ఫ్యాప్టో వినతిపత్రం



**జగ్గయ్యపేట అక్టోబర్ 10 :** నేటినుండి పాఠశాలల్లో బోధనేతర పనులు, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరి స్తున్నా మని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని ఫ్యాప్టో(ఉపాధ్యాసంఘం) రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం మేరకు గురువారం జగ్గయ్యపేట మండల విద్యా శాఖాధికారి చిట్టిబాబుకు ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందించారు.పదవ తేదీ నుండి ఉపాధ్యాయుల ముఖ హాజరు,విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పనులు తప్ప వేరే బోధనేతర కార్యక్రమాలు చేయబోమని ఫ్యాప్టో నాయకులు ఎమ్ఈఓకు తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎం కృష్ణయ్య, టీవీఎల్ నరసింహారావు, జె సుధానంద్, కె రాజేంద్ర,అల్లిక నరసింహారావు, సిహెచ్ శ్రీనివాసరావు,జి ముక్తేశ్వరరావు,బి శ్రీనివాసరావు, సిహెచ్ఎస్ఎన్ మూర్తి,డి రత్న ప్రసాద్, కె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ని కలిసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :**సంగారెడ్డి లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ని కలిసి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా చదువుతున్న విద్యార్థుల ఫీజులు గత 3-4 సంవత్సరాల నుండి గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఫీజులు చెల్లించనందున స్కూల్ లకు రావద్దని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తెలపడంతో విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటున్నారు. కావున సుమారు 200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వ వెంటనే చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, డివిఎంసి మెంబర్ పంబల్ల దుర్గాప్రసాద్ తెలుపగా మంత్రి గారు స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలుపడం జరిగింది.లి లిమంత్రి ని కలిసిన వారిలో బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, డాక్టర్ గిర్రాజ్,లింగ దాస్, టేకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిలో ఉన్న గురజాల బస్టాండ్






**గురజాల :**గురజాల నియోజకవర్గంలోని నగర పంచాయతీలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా తయారయింది వర్షం కురిస్తే చిత్తడి చిత్తడిగా ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు. సరైన మరుగుదొడ్లు లేవు ,మంచి నీరు లేదు, బస్టాండ్ చుట్టుప్రక్కల మొత్తం అడివిలాగా తలపిస్తుంది. బస్టాండ్లో ప్రయాణికులు మోటార్ బైకులు, ఆటోలు పెట్టుకోవడానికి షెడ్డు లేదు. షెడ్డు ఏర్పాటు చేస్తే బస్టాండ్కు ఆదాయం పెరుగుతుంది అని ప్రయాణికులు అంటున్నారు. బండ్లను ఎండలోనే పెట్టుకుంటున్నారని, వర్షాకాలం వస్తే వర్షంలో తడుస్తున్నాయని, బస్టాండింగ్ లోపల స్థలం చాలా ఉన్నది కనుక ఆదాయంతో పాటు ప్రయాణికులకు సౌకర్యం కల్పించినట్లుగా బస్టాండ్ మొత్తం శుభ్రంగా ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు. బస్టాండ్ కు లైటింగ్ కూడా సరిగా లేదని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు కూటమి ప్రభుత్వం వారు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

## ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**పెనుగొండ :**పెంచిన ఆర్ టి సి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్ టి సి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసులు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయని, ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జవా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని,వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్,ఇమామ్,చంద్రయ్య,శ్రీనివాస్ చారీ,రాజు,సామెల్, యాదగిరి,నర్సింహ, చంద్రకాంత్, గురప్ప,ఆశప్ప,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట అక్టోబర్ 10 :** పట్టణం ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ సమీకృత బాలికల వసతి గృహం నందు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఇటీవల విద్యార్థులను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ప్రధానంగా తాగునీటి సమస్యను ప్రస్తావించగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి జగ్గయ్యపేట సమీపంలోని ఆర్.కే. మెడిస్ లేబొరేటరీస్ య డి ని హాస్టల్ కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయమని కోరారు. ఆర్.కే. మెడిస్ లేబొరేటరీస్ వారి సౌజన్యంతో రూ.1,50,000/- విలువైన 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు నాకు అత్యంత ప్రాధాన్యం. తాగునీరు వంటి మౌలిక అవసరాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు తీసుకుంటాము. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచి చదువులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలోజగ్గయ్యపేట చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,29 వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి, వేదాద్రి సర్పంచ్ గుడారు పేరయ్య, బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పిడి .శ్రీనివాసరావు,ఆర్.కే. మెడిస్ లేబరేటరీస్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లో,కోర్టు స్టేకు నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బీసీల ధర్నా



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి మరి అలాగే రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ గారి ఆదేశాల మేరకు ధర్నాలి బీసీ నాయకుల నినాదా లతో దద్దరిల్లిన సంగారెడ్డి పట్టణం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం హైకోర్టు స్టే ఇవ్వడం అగ్రవర్ణాల కుట్రలో భాగమే రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం బహుజనులు బానిసలే అన్ని రాజకీయ పార్టీలు బీసీలను స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నా బీసీ ద్రోహులర కబర్థర్ బిజెపి మిగతా పార్టీలు ఎందుకు ఇంప్లిఎడ్ కాలేదు కోర్టులో పిటిషన్ వేయకుండా మాధవరెడ్డిని అడ్డుకునే శక్తి రేవంత్ రెడ్డి కు లేదా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , సాయిబాషా డిమాండ్ చేశారు
లిధర్నాలో బీసీ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు కాసినిమణి,ఆశిష్ గౌడ్, శ్యామ్, మనోజ్, విజయ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి మరణానికి "మనం కారణం "కారాదు

- సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అక్టోబర్ 10 :**
రోడ్లపై ధాన్యం, మక్కలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో రైతులు రోడ్లపై ధాన్యం, మక్కలు పోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆనే సమాచారం తెలుసుకున్న ఏసిపి సుమన్ కుమార్. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీలతో కలిసి గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడారు.అనంతరం రైతులకు ఏసిపి సుమన్ కుమార్ తగు సూచనలు చేస్తూ
రోడ్లపై ధాన్యం, మక్కలు పోయవద్దు: రాత్రి వేళల్లో వాహనదారులు స్పష్టంగా చూడలేక ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే మూడు నుంచి నాలుగు సంఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ప్రమాదం జరిగితే బాధ్యత రైతుదే రోడ్డు మీద ధాన్యం పోసి ప్రమాదం జరిగితే, సంబంధిత రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల ప్రాణం ముఖ్యం:**
ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాన్ని బలి తీసుకోకూడదు. ఒకరి మరణానికి మనం కారణం కారాదు అని స్పష్టం చేశారు.
వేరే ప్రత్యామ్నాయాలు చూడండి.రైతులు సాధ్యమైనంతవరకు రోడ్లకు అడ్డంగా కాకుండా పక్కన ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం, మక్కలు ఆరబెట్టాలని సూచించారు.




ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ పోరుబాట

**జగ్గయ్యపేట అక్టోబర్ 10 :** పట్టణంలోని వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ.రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి,రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం చేపట్టనున్నట్లు జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వైయస్ఆర్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రంగాన్ని పూర్తిగా దెబ్బ తీస్తుందని అన్నారు. మాజీ సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్ని సువర్ణ అధ్యాయంగా మార్చారన్నారు. వందేళ్లలో కేవలం 12 మెడికల్ కాలేజీలే ఉన్నాయని, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారన్నారు, అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని, మరో మూడు తుదిదశకు చేరుకున్నాయన్నారు. చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయకుండా నీరుగారుస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి, అన్ని సదుపాయాలు సమకూర్చినా చంద్రబాబు అడుగు ముందుకు వేయడం లేదని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం పెద్ద కష్టమైన పని కాదన్నారు. పీపీపీ వల్ల తన సొంత మనుషులకు లాభం చేకూర్చాలన్నదే సీయం చంద్రబాబు




ఆలోచన అని అన్నారు. ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలను తన మనుషులకు పీపీపీలో ఇచ్చేశాడని, ఆ కాలేజీల భూములను తాకట్టు పెట్టి వాళ్ల డబ్బు తెచ్చుకుంటారన్నారు, రాష్ట్ర ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్థితిని తీసుకువస్తున్నారని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య%శీ% , విద్య అందనంత దూరమవుతుందని, ఫీజుల భారం పెరుగుతుందని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన లక్ష కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటు పరం అవుతాయని తెలియజేశారు. వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 45 రోజులకు పైగా పెద్ద ఎత్తున నిర్వహించనున్న ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సి సెల్





ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా ఎస్సీ కార్యదర్శులు గొర్రెపాటి బుల్లయ్య, శీలం మంగరావు, జిల్లా రైతు విభాగ కార్యదర్శి మోరే దుర్గాప్రసాద్, జిల్లా ముస్లిం మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు చల్లా సుశీల, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్సు రాజు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ రాజు, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ కార్మిక విభాగ అధ్యక్షులు ఊస సురేష్, పట్టణ ప్రచార విభాగ అధ్యక్షులు చింతమాల లక్ష్మణ్, పట్టణ యూత్ కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ , తిరుమలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కరిసే ఇజ్రాయిల్, కె.అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షులు వీరబాబు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మన్నే అప్పారావు, దారెల్లి రాజు, చల్లా నరేంద్ర , కొత్తపల్లి సురేష్, గొట్టిపాళ్ళ వినయ్ బాబు, దాచేపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ హవేళీ ఘనపూర్ చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :**మెదక్: ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్?స్టేషన్ల?లో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్?, కరెంట్? తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్? తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంతో పాటు మెదక్?, హవేళీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం (ఈనెల 11, 12వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ, హవేళీ ఘనపూర్? మండల ఏఈ నవీన్, మెదక్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్?కుమార్?, దినకర్?, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్?స్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల మెయింటెనెన్స్?, ట్రీ కటింగ్?తో పాటు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లకు ఫెన్సింగ్?, కరెంట్? తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్? పట్టణ ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు నవీన్, రాజ్?కుమార్?, దినకర్, నర్సింలు కోరారు.

## మధ్యతరగతి కుటుంబానికి భరోసా ఎన్.డి.ఏ ప్రభుత్వం రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, , అక్టోబర్ 10:**భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వము చేయని విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు చేసి నేటి మధ్యతరగతి కుటుంబానికి భరోసాగా నిలిచారని రాష్ట్ర విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం జీఎస్టీ సంస్కరణలలో భాగంగా మహిళ సాధికారతకు భరోసా ఇవ్వాలనే సదుద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం రోజువారి ఉపయోగించే వివిధ రకాల వస్తువులు పై జీఎస్టీ 0% లేదా ఐదు శాతం శాతానికి తగ్గించిన నేపథ్యంలో ( ప్రధానంగా రెండు పన్ను స్లాబ్స్ లతో ) ఆర్టీసీ డిపో, బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబానికి ప్రతినెల రెండు నుండి మూడు వేల రూపాయలు




ఆదా చేయగలిగిన అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ శాసనసభ్యుల వారితోపాటు అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ మరియు తాడేపల్లిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తాడేపల్లిగూడెం రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్, కాళ్ల గోపికృష్ణ,




మద్దాల మణి కుమార్, గుండుమోగుల సురేష్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, నల్లగంచి రాంబాబు, చాపల రమేష్, పైబోయిన వెంకటరామయ్య, అడబాల మురళీ, దంగేటి సత్యనారాయణ, యర్రంశెట్టి శ్రీను కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందకోడిగా మద్యం షాపుల దరఖాస్తులు 74 షాపులు 24 దరఖాస్తు

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 10:**తెలంగాణలో కొత్త మద్యం రిటైల్ దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల ప్రక్రియ ఈసారి ఆశించినంతగా లేదు. 2025-27 లైసెన్స్ కాలానికి మొత్తం 74 రిటైల్ వైన్ షాపులకు దరఖాస్తులు ఆహ్వానించినా ఇప్పటి వరకు కేవలం 24 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు.సెప్టెంబర్ 26న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 18తో ముగియనుంది.అంటే ఇంకా వారం రోజులు మాత్రమే గడువు ఉంది. కానీ గతంలో 2023-25 లైసెన్స్ కాలానికి వచ్చిన స్పందనతో పోలిస్తే ఈసారి పరిస్థితి పూర్తిగా రివర్స్‌లో ఉంది.ఈసారి భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తే ప్రభుత్వం మరింత ఆదాయం పొందుతుందని భావించారు. కానీ ఈసారి ఇప్పటి వరకు స్పందన తక్కువగా ఉండడం ఎక్సైజ్ శాఖను ఆందోళనకు గురి చేస్తోంది.ప్రస్తుత లైసెన్స్ దరఖాస్తు ఫీజు



రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడం ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. ఇది నాన్ - రిఫండబుల్ కావడంతో, దరఖాస్తుదారులు ఆలోచించి ముందడుగు వేస్తున్నారని తెలుస్తోంది. అంతేకాక, గత కొన్నేళ్లలో లాభాలు తగ్గిపోవడం, మద్యం వ్యాపారంపై పెరిగిన పన్నులు, పోటీ పెరగడం కూడా వ్యాపారుల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు.అయితే ఎక్సైజ్ వర్గాల ప్రకారం, మద్యం వ్యాపారులు ఎప్పుడూ ముందుగా మార్కెట్ పరిస్థితిని అంచనా వేసి, చివరి రోజుల్లోనే దరఖాస్తులు వేస్తారని చెబుతున్నారు. ఎక్కడ పోటీ తక్కువగా ఉంటుందో, ఏ ప్రాంతంలో లాభం ఎక్కువగా ఉంటుందో పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని వారు అంటున్నారు. కాబట్టి ఇప్పుడే స్పందన తక్కువగా ఉందని చెప్పడం తగదంటున్నారు. ఏదేమైనా, అక్టోబర్ 18తో దరఖాస్తు గడువు ముగియనుండగా, అక్టోబర్ 23న లాటరీ విధానంలో షాపులు కేటాయించనున్నారు. చివరి రోజుల్లో దరఖాస్తులు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, అప్లికేషన్ ఫీజు పెంపు ప్రభావం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనితో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఎంతవరకు తగ్గుతుందో చూడాలి.

# ఎండాకాలంలో వేడిని తగ్గించి షుగర్, బీపిలను కంట్రోల్ చేసే పెసలు, ఎలా తినాలంటే

ఎండాకాలం వచ్చిందంటే చాలు పెసరపప్పు, పెసరపప్పు చారు, పెసరెట్టు ఇలా చాలా రకాలుగా పెసలని వాడతారు. దీనికి కారణం వీటిలోని గుణాల కారణంగా వీటిని తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. వీటిని మనం తినడం వల్ల ఎండాకాలంలో వచ్చే వేడిని తగ్గించుకోవచ్చు. దీనికోసం పెసలని ఎలా అయినా తినొచ్చు. అయితే, ముఖ్యంగా వీటిని ఉడికించి తింటే మరికొన్ని అద్భుత లాభాలు న్నాయి. పెసలని ప్లాంట్ బేస్డ్ ప్రోటీని చెప్పొచ్చు. ఇందులో ఎన్నో అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటిలోని ప్రోటీన్స్, విటమిన్స్ ఎ, సిలు, బాడీలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అంతేకాకుండా ఇందులో ఐరన్, వీటితో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇన్ని లాభాలున్న ఈ పెసలని ఉడికించి ఉదయాన్నే తింటే చాలా లాభాలు ఉంటాయి.



**హైబిపి తగ్గేందుకు**

హైపీబి ఉన్నవారికి పెసలు చాలా మంచివి. రెగ్యులర్‌గా పెసలని ఏదో రకంగా తీసుకుంటే బ్లడ్ ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇందులోని విటమిన్స్ హార్మోన్స్‌ని ప్రేరేపిస్తాయి. దీంతో ఎదిగే పిల్లలకి ఇది మంచి ఆహారమని చెప్పొచ్చు. ఆరోగ్యానికే కాదండి అందానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. పెసల్ని రెగ్యులర్‌గా తింటే యవ్వనంగా కనిపిస్తారు. ఇందులోని కాపర్ చర్మంపై ముడతల్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌ని నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని త్లిస్తాయి.

**రక్తప్రసరణజి**

పెసలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. వీటిని తినడం వల్ల రక్తం పెరిగి రక్త సరఫరా సరిగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులోని ఐరన్ శరీరంలోని అవయవాలకి ఆక్సీజన్‌ని సమృద్ధిగా అందిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా పెసలని డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

**షుగర్ కంట్రోల్ అయ్యేందుకు**

పెసలలో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీ ఇన్సులిన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా బ్లడ్ గ్లూకోజ్, ఫ్యాట్ లెవల్స్‌ని కూడా తగ్గిస్తుంది. ఈ కారణం వల్లే బరువు కూడా ఈజీగా తగ్గుతారు. షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారు రెగ్యులర్‌గా పెసలని వారి డైట్‌లో యాడ్ చేసుకోండి.

**జీర్ణ వ్యవస్థకి**

పెసలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ హెల్దీగా మారుతుంది. మలబద్ధకంగా, అజీర్ణం, బ్లోటింగ్ వంటిసమస్యలన్నీ తగ్గుతాయి. దీనికోసం రెగ్యులర్‌గా పెసలని తీసుకోవాలి. అంతేకాకుండా, పెసలని తినడం వల్ల బ్రెయిన్ హెల్దీగా మారుతుంది. న్యూరల్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

**మజిల్స్ పెరిగేందుకు**

జిమ్ చేసేవారు మజిల్స్ పెరగాలని చాలా కసరత్తులు చేస్తారు. రకరకాల ఫుడ్స్ తీసుకుంటారు. ఎన్నెన్నో ఎక్సర్‌సైజెస్ చేస్తారు. ప్రోటీన్ షేక్స్ వంటివి తీసుకుంటారు. వాటి బదులు పెసలని హ్యాపీగా తీసుకోవచ్చు. దీని వల్ల కూడా మజిల్స్ పెరుగుతాయి. జిమ్ చేసేవారు మాత్రమే కాదు, మజిల్స్, మజిల్ పవర్ పెంచుకోవాలనుకునేవారు ఈ పెసలని రెగ్యులర్‌గా వారి డైట్‌లో చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీంతో పాటు ఇందులో కాల్షియం ఉంటుంది. దీంతో ఎముకలు కూడా బలంగా మారతాయి.

**ఎలా తినాలంటే**

ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తినడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. పెసలని మనం మొలకల్లా చేసి తినొచ్చు. లేదా మనం ఉడికించి తినొచ్చు. దీని వల్ల మంచి ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందుతుంది. రోజంతా యాక్టివ్‌గా తింటారు. పైగా, ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందాల్సిన పోషకాలు. దీని వల్ల చాలానే లాభాలు ఉంటా యి. అయితే, మనం పచ్చి మొలకల బదులు వీటిని ఉడికించి తింటే ఫుడ్ పాయిజ నింగ్ వంటి సమస్యలు అయ్యే అవకాశం తక్కు వగా ఉంటుంది. వీటిని చక్కగా మనం రోజూ డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెసరపప్పు చారు, పెసరపప్పు పులగం, పెసరపప్పు హల్వా, పెస రపప్పు పొంగల్ అబ్బో ఇలా చాలా రకాలుగా చేయొచ్చు.

# రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..?

రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..? వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. 50 ఏళ్లు నిండితే చర్మం ముడతలు పడితే ఫర్వాలేదు. కానీ కొందరికి చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. అయితే నిజానికి మనం రోజూ పాటించే జీవనశైలి, తీసుకునే ఆహారాలే మనకు ఇలాంటి సమస్యలను తెచ్చి పెడతాయి. ముఖ్యంగా మనం రోజూ చేసే కొన్ని రకాల పనుల వల్లే మనకు త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. అయితే ఎందుకు ఇలా జరుగుందో తెలుసుకుంటే ముందుగానే సమస్యను నివారించవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు.



**ఒత్తిడి..**

ప్రస్తుతం చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మనకు వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం ఒత్తిడే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి అధికంగా ఉంటే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇది మన ఆరోగ్యంపై నెగెటివ్‌గా ప్రభావం చూపే హార్మోన్. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. కనుక ఒత్తిడి లేని జీవితం గడపాలి. అందుకుగాను యోగా, మెడిటేషన్ చేయాలి. రోజూ పచ్చని ప్రకృతిలో కాసేపు గడపాలి. మీకు ఇష్టమైన సంగీతం కాసేపు వినాలి. పుస్తక పఠనం చేయవచ్చు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే సరదాగా వారితో కాసేపు ఆడుకోండి. మీ ఒత్తిడి మొత్తం మటుమాయం అవుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చేయవచ్చు.

**నెగెటివ్ ఆలోచనలు..**

కొందరికి ఎల్లప్పుడూ నెగెటివ్ ఆలోచనలే అధికంగా వస్తుంటాయి. రోజూ అన్ని విషయాల్లోనూ నెగెటివ్ ఆలోచనలే చేస్తుంటారు. ఏ పని చేసినా అందులో పాజిటివ్ కోణాన్ని వెదకరు. నెగెటివ్ ఆలోచననే చేస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మీరు ఏ పని చేస్తున్నా రిజల్ట్ పాజిటివ్‌గానే వస్తుందని ఫిక్స్ అవ్వాలి. పాజిటివ్ దృక్పథంతోనే ఉండాలి. దీంతో ఆరోగ్యం మెరుగు పడుతుంది. మీరు ఎంత ఎక్కువ నెగెటివ్ ఆలోచనలు చేస్తే మీకు అంత త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ పాజిటివ్ ఆలోచనలే చేయాలి. అలాగే రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. రాత్రి పూట పాలలో తేనె కలిపి తాగినా లేదా పడుకునే ముందు కాసేపు పుస్తకాలను చదివినా ఫలితం ఉంటుంది. చక్కగా నిద్ర పడుతుంది. సరిగ్గా నిద్రపోతే మీ వయస్సును వెనక్కి మళ్లించవచ్చు.

**ఆహారం, ఇతర అంశాలు..**

రోజంతా ఎండలో తిరిగినా కూడా చర్మానికి మంచిది కాదు. రోజుకు కనీసం 20 నిమిషాలు విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో ఉండవచ్చు. కానీ అంతకు మించి ఎండలో తిరగరాదు. దీని వల్ల చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వచ్చేస్తాయి. అలాగే ధూమ పానం మానేయాలి. ఇది కూడా త్వరగా వృద్ధా ప్యం వచ్చేలా చేస్తుంది. జంక్ ఫుడ్, నూనె పదార్థాలు కొవ్వు ఆహారం అతిగా తింటున్నా కూడా త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయి. ఇవి చర్మాన్ని త్వరగా నాశనం చేస్తాయి. దీంతో త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలను మానేయాలి. అలాగే మద్యం సేవించ కూడదు. రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగా లి. ఈ విధమైన సూచనలు పాటిస్తే మీ చర్మం పై వచ్చే ముడతలను పోగొట్టవచ్చు. మీ వయస్సును వెనక్కి మళ్లించి యవ్వనంగా కనిపించవచ్చు. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు.

# బాడీలోని యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గేందుకు ఏం తినాలి, ఏం తినకూడదు, లిస్ట్ ఇదే

ఏ సమస్య అయినా మనం తీసుకునే ఫుడ్‌తోనే పెరుగుతుంది. తగ్గుతుంది. అందుకే, సమస్యని తగ్గించేందుకు సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అలానే యూరిక్ యాసిడ్ కూడా. మనం సాధారణంగా తీసుకునే ఆహారంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమై యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుందని, కానీ, కొన్నిసార్లు యూరిక్ యాసిడ్ ఎక్కువగా విడుదలై మూత్రం ద్వారా వెళ్లనప్పుడే సమస్య వస్తుంది. బయటికి వెళ్లని యూరిక్ యాసిడ్ రక్తంలోకి వెళ్తుంది. ఇలా రక్తంలోకి చేరిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్ యూరిసిమియాకి దారి తీస్తుంది. అధిక బరువు ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. బాడీలో యూరిక్ యాసిడ్ పెరగడం అంత మంచిది కాదు. అందుకే, దీనిని తగ్గించుకోవాలి. దీనికోసం ఏం తినాలి, ఏం తినకూడదో తెలుసుకోండి.




**యూరిక్ యాసిడ్ పెరిగితే**

బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కిడ్నీల పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో మూత్ర విసర్జనలో సమస్యలు ఏర్పడి హైబీపి, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య పెరిగి నడవడానికి కూడా కొన్నిసార్లు ఇబ్బందులు వస్తాయి. రక్తంలో యూరిక్ ఆమ్లం పెరిగితే హైపర్ యూరిసిమియాగా మారుతుంది. దీంతో మన కాలి బొటనవేలు దగ్గర యూరిక్ యాసిడ్స్ పేరుకుపోయి కాలి వేలు వస్తుంది. దీనినే గౌట్ అంటారు. ఇది ముదరితే గౌట్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. అందుకే, ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ఇవే కాకుండా, గౌట్‌ని తగ్గించే ఆహార పదార్థాలు కొన్ని ఆహారాల్లో ఉంటాయి. అలానే సమస్యని పెంచే ఫుడ్స్ కూడా ఉంటాయి. వీటి గురించి సమస్య ఉన్నవారు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోకూడని ఫుడ్స్**

రెడ్ మీట్,సీ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, బఠానీలుజి, బచ్చలికూరజి, పల్లీలుజి, ఎండుద్రాక్ష, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, షుగర్ ఫుడ్స్, బేవరేజెసజి.

**యూరిక్ యాసిడ్ ఉన్నప్పుడు ఏం తినాలి**

విటమిన్ సి ఫుడ్స్, సీజనల్ ఫ్రూట్స్,పాలకూరజి పాలు, డెయిరీ ప్రోడక్ట్స్ అన్ని రకాల బెర్రీస్ రేగిపండ్లు, నేరేడు పండ్లు, చెర్రీస్‌జి

**ఒమేగా ఫ్యాటీ యాసిడ్ ఎక్కువగా ఉన్న ఫుడ్**

**మీల్ మేకర్, సోయా ప్రోడక్ట్స్**

గ్రీన్ టీ, బార్లీ నీరు, ఎక్కువగా నీరు, కాఫీజి బ్లాక్ కాఫీ

**తగ్గేందుకు ఏం చేయాలి**

హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోండి. మంచి డైట్ ఫాలో అవ్వండి.ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవద్దు హెల్దీ ఫుడ్స్ కూడా మితంగానే తీసుకోవాలి.

**బరువు తగ్గడం**

బరువు ఎక్కువగా ఉంటే గౌట్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, బరువు తగ్గండి. కేలరీలని తగ్గించండి. బరువు తగ్గితే యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో కీళ్లపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఎంత హైడ్రేట్‌గా ఉంటే అంత మంచిది. ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. లోఫ్యాట్ మిల్క్, పప్పుల వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

# బ్లాక్ సీడ్స్ అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..? తెలిస్తే ఇప్పుడే తీసుకుంటారు..!

మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.



**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**

బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సిండ్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# పింక్ కలర్ జామ పండ్లు మీకు కనిపించాయా.. అయితే విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?

జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబోఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటీన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.




**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# శత్రువులను ఓడించేందుకు చాణక్యుడు ఏం చెప్పాడో తెలుసా..?

జీవితంలో విజయానికి స్నేహితులే కాదు, శత్రువులు కూడా అవసరమేనని చాణక్యుడు చెబుతాడు. మన ఎదుగుదలకు, బలంగా మారేందుకు శత్రువుల వ్యూహాలు కూడా ఒక మార్గం చూపుతాయి. శత్రువులను ఎలా గుర్తించాలి..? వారిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ విషయాల్లో చాణక్యుడి నిబంధనలను అనుసరించడం వల్ల విజయం సాధించవచ్చు. చాణక్యుడి నిబంధనల ప్రకారం జీవితంలో ముందుకు సాగేందుకు స్నేహితులు ఎంత ముఖ్యమో శత్రువులు కూడా అంతే అవసరం. ఎందుకంటే మన శత్రువులే మన విజయానికి కారణమవుతారు. జీవితంలో శత్రువులను ఎదుర్కోవడం అంత సులభం కాదు. కొన్నిసార్లు మన శత్రువులను మనం గుర్తించలేము. కానీ కంటికి కనిపించని శత్రువు కూడా మనకు కష్టాలు, దురదృష్టం తెచ్చిపెట్టగలడు మనకు తెలియకుండానే కొందరు మనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. వాళ్లు మనకు ప్రత్యక్షంగా ఎదురు కాకుండా.. స్నేహపూర్వకంగా నటిస్తూ, మనకు సహాయం చేస్తున్నట్లు నటిస్తారు. ఇలాంటి వారు మంచి పేరు కోల్పోయిన శత్రువులకన్నా ఇంకా ప్రమాదకరమైనవారు. ఇలాంటి వారిని గుర్తించి వారిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. శత్రువులకు ప్రతిఘటనగా మనస్సు మీద ఆధిపత్యం కలిగి ఉండటమే మొదటి పద్ధతి.



చాణక్యుడి మాటల్లో శత్రువులను శక్తితో అదుపులో పెట్టకూడదు. వారికి మనసులో స్థానం సంపాదించాలి. ఎంత బలంగా ఉన్నా శత్రువుల బలహీనతలను అర్థం చేసుకుని వారి మనస్సులోకి ప్రవేశించాలి. శత్రువుల మనస్సును అర్థం చేసుకున్నవారు విజయానికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు కనుగొంటారు. ఇది విజయానికి దారి తీస్తుంది. శత్రువుతో వాదనకు దిగకుండా ఉండటం మంచిదని చాణక్యుడు చెబుతాడు. వాదనలోకి దిగే ముందు, ఆ వాదన వల్ల కలిగే మంచి–చెడులను ఆలోచించాలి. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం.. మన శత్రువులతో కూడా సహనంతో, స్పష్టంగా మాట్లాడటం. మాటలే యుద్ధంలో ముఖ్యమైన ఆయుధాలు. వారిని అవమానించడం లేదా నిందించడం వల్ల మాత్రమే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, పరస్పరంగా అర్థం చేసుకునేలా చూడాలి. శత్రువులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి వ్యూహాలు వేస్తున్నారో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైన పద్ధతిగా చాణక్యుడు చెబుతాడు. శత్రువులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మనకు అవగాహన ఉంటే వారు ఏం చేయబోతున్నారో ముందుగానే అంచనా వేయగలుగుతాము. శత్రువులను ఎదుర్కోవడంలో విజయవంతం కావాలంటే మన మాటలు కంటే మన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన అనుభవాలను , రహస్యాలను సన్నిహితులకి మాత్రమే చెప్పాలి.

చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం,
అక్టోబర్ 11, 2025


# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్

ఢిల్లీ: స్వదేశంలో వెస్టిండీస్‌తోజరుగుతున్న రెండు మ్యాచ్ టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్‌పై టీమ్‌ఇండియా గురిపెట్టింది. ఇప్పటికే అహ్మదాబాద్‌లో ముగిసిన మొదటి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్స్2025-27 సైకిల్‌లో పాయింట్లను పెంచుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో.. టాస్ గెలిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో జైస్వాల్, రాహుల్ మరోసారి జట్టుకు శుభారంభాన్ని అందించనున్నారు.ఢిల్లీ టెస్టులో అందరి చూపు ఇద్దరు యువ ఆటగాళ్ల మీదే నిలిచింది. తమిళ నాడు బ్యాటర్ సాయి సుదర్శన్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిపై భారీ అంచనాలు పెట్టుకున్న టీమ్ మేనేజ్‌మెంట్.. ఢిల్లీలో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నది. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్న సాయి. ఇప్పటిదాకా ఆడిన ఏడు ఇన్నింగ్స్‌లలో 147 రన్స్ మాత్రమే చేశాడు. కానీ కెప్టెన్ గిల్, కోచ్ గంభీర్.. సాయి సామర్థ్యంపై నమ్మక ముంచి పదేపదే అవకాశాలిస్తున్న నేపథ్యంలో అతడు ఇకనైనా నిరూపించుకోవడం అవశ్యకం. ఇంగ్లండ్‌లో కాస్తో కూస్తో ఫర్వాలేదనిపించిన అతడు అహ్మదాబాద్ టెస్టులో 7 రన్స్ మాత్రమే చేసి నిరాశపరిచాడు.మరోవైపు ఆల్‌రౌండర్ కోటాలో జట్టులోకి వచ్చిన నితీశ్ రెడ్డి.. తన



స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది మంచి అవకాశం. తొలి టెస్టులో అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినా బౌలింగ్‌లో 4 ఓవర్లే వేశాడు. రెండో టెస్టులో నితీశ్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపడమే గాక ఎక్కువ ఓవర్లు వేయించాలని టీమ్ మేనేజ్ మెంట్ భావిస్తున్నది. ఇక జైస్వాల్, గిల్‌తో పాటు తొలి టెస్టు శతకవీరులు రాహుల్, వికెట్ కీపర్ జురెల్, ఆల్‌రౌండర్ జడేజాతో భారత జట్టు బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా ఉంది. బుమ్రా, సిరాజ్ పేస్ బాధ్యతలు మోయ నుండగా జడ్డూ, కుల్‌దీప్, వాషింగ్టన్‌తో స్పిన్ విభాగం పటిష్టంగా ఉంది.ఎదురు నిలుస్తారా? తొలి టెస్టులో దారుణంగా ఓడిన విండీస్.. ఢిల్లీలో అయినా భారత్‌కు ఎదురునిలుస్తుందా? అన్నది చూడాలి. మొదటి టెస్టులో ఆ జట్టు బ్యాటర్లలో ఒక్కరైనా కనీసం 40 పరుగుల మార్కునైనా అందుకోలేదు. మరి ఈ మ్యాచ్‌లో అయినా కరీబియన్ బ్యాటర్లు భారత బౌలర్ల జోరుకు అడ్డుకట్ట వేస్తారా? లేక గత మ్యాచ్ మాదిరిగానే దాసోహమవుతారా? అన్నది ఆసక్తి కరం.భారత జట్టు: జైస్వాల్, రాహుల్, సాయ సుదర్శన్, గిల్, జురెల్, జడేజా, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, బుమ్రా, సిరాజ్.

# మంచి రాబడి కోసం ఏది బెస్ట్ స్కీమ్

పోస్టాఫీసు చిన్న పొదుపు పథకాలు కోట్ల మంది నమ్మకాన్ని పొందాయి. ఈ పథకాలు ముఖ్యంగా రిస్క్ లేకుండా రాబడి పొందాలని ఇష్టపడే వారికి అనుకూలంగా ఉంటాయి. మీరు కూడా అలాంటి చిన్న పొదుపు పథకాలలో కూడా పెట్టుబడి పెట్టాలనుకుంటే, వడ్డీ రేట్లను పోల్చడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొన్ని కోట్ల మంది పెట్టుబడి పెట్టిన, పెడుతున్న (సుకన్య సమృద్ధి యోజన), (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్) స్కీమ్స్ గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. ఈ త్రైమాసికంలో సుకన్య సమృద్ధి యోజన జాబితాలో అగ్రస్థానంలో ఉంది. పెట్టుబడిదారులకు 8.2 శాతం ఆకర్షణీయమైన రాబడిని అందిస్తోంది. ఆసక్తికరంగా సుకన్య సమృద్ధి యోజన ఇతర ప్రభుత్వ పొదుపు పథకాలలో ముందుంది. , లతో పోటీ పడుతున్నట్లు కనిపిస్తోంది.2025-26 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో సుకన్య సమృద్ధి యోజన చిన్న పొదుపు పథకాలలో అత్యధిక రాబడిని అందించే పథకంగా నిలిచింది. వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. లతో పోలిస్తే ఈ పథకం కుమార్తెల భవిష్యత్తుకు మెరుగైన ఎంపిక. కనీస డిపాజిట్ రూ.250 నుండి ప్రారంభమై రూ.1.5 లక్షల వరకు




ఉండవచ్చు. ఇది పూర్తిగా పన్ను రహితమైనది. సెక్షన్ 80 కింద తగ్గింపులను అందిస్తుంది. పోస్టాఫీసులు, బ్యాంకులలో ఖాతాలను తెరవవచ్చు.2025-26 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికానికి సహా అనేక చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు మారవని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించిందిఖాతాలపై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద ఉంది, ఖాతాలపై ఇది 7.7 శాతం వద్ద ఉంది. ఈ రేట్లు సుకన్య సమృద్ధి యోజన కంటే కొంచెం తక్కువగా ఉన్నాయి, కానీ అవి రిస్క్-ఫ్రీ పెట్టుబడులకు మంచి ఎంపికలుగా ఉన్నాయి.సుకన్య సమృద్ధి యోజన అత్యుత్తమ రాబడిని అందించడమే కాకుండా పన్ను ఆదా, సురక్షితమైన పెట్టుబడి అవకాశాలను కూడా అందిస్తుంది. వంటి ప్రసిద్ధ ఎంపికలతో పోలిస్తే, ఈ పథకం దాని అధిక రాబడి, సౌకర్యవంతమైన నియమాల చిన్న పొదుపు పథకాలలో బెస్ట్ అని చెప్పొచ్చు.

# తండ్రి స్ఫూర్తితో క్రికెటర్‌గా వరల్డ్ కప్‌లో టీమిండియా ఫినిషర్‌గా

స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు వరుసగా రెండు విజయాలు నమోదు చైసింది. ఉత్కంఠగా సాగిన మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. పాక్‌పై, సఫారీలపై టాపార్డర్ చితక్కొ ట్టలేదు. మిడిలార్డర్ బ్యాటర్లు దంచేయలేదు. అయినా సరే హర్మన్‌ప్రీత్ కౌర్ సేన పోరాడగలిగే స్కోర్లతో సాధిచండానికి కారణం రీచా ఘోష్ . కొంతకాలంగా భారత జట్టు విజయాల్లో కీలకమవుతున్న రీచా ప్రపంచకప్‌లో విధ్వంసక ఆటతో విరుచుకుపడుతోంది.విశాఖపట్టణంలో దక్షిణాఫ్రికా బౌలర్లను ఊచకోత కోస్తూ టీమిండియాకు భారీ స్కోర్ అందించిన రీచా.. వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించింది. అత్యంత వేగంగా వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరిన భారత మొదటి మహిళ క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఎనిమిదో స్థానంలో ఆడుతూ.. 94 రన్స్‌తో మరో రికార్డు తన పేరిట రాసుకుందీ యంగ్‌స్టర్. దూకుడే మంత్రగా భారత జట్టు హ్యాట్రిక్ విజయాల్లో కీలమైన రీచా గురించి ఆసక్తికర విషయాలివి.బౌలర్ల పాలిట విలన్‌గా మారిన రీచా ఘోష్ క్రికెటర్ అవ్వాలనుకోవడానికి కారణం ఆమె తండ్రి మనబేంద్ర. ఆయన ఒక క్రికెటర్ ఆ తర్వాత అంపైర్‌గానూ సేవలందించారు. తండ్రి క్లబ్ మ్యాచ్‌లు ఆడడం చూసినన రీచా నాలుగేళ్ల వయసులోనే ఆటపై ఇష్టం పెంచుకుంది. పెద్దయ్యాక నాన్నలా క్రికెటర్ అవ్వాలనుకుంది. కూతురి ఆసక్తిని గమనించి తొలి గురువుగా మారారు మనబేంద్ర. సిలిగురిలోని భగత్ అనే






క్రికెట్ క్లబ్‌లో రీచాను చేర్పించిన ఆయన.. అక్కడ అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడించేవారు.ఫాస్ట్ బౌలర్లకు ఏమాత్రం అదరకుండా. వాళ్లను సమర్థంగా ఎదుర్కోవడం అలవర్చుకున్న రీచా.. హిట్టింగ్ మీద దృష్టి సారించింది. తన దూకుడైన ఆటకు తోడూ వికెట్ కీపింగ్‌లో రాణించడం ద్వారా సెలెక్టర్ల దృష్టిలో పడింది. అలా.. పద్నాలుగేళ్లకు బెంగాల్ సీనియర్ టీమ్‌లోకి వచ్చింది. 2017లో దేశవాళీలో అరంగేట్రం చేసిన రీచా ఆ తర్వాతి రెండేళ్లకే అంతర్జాతీయ టీ20ల్లోకి దూసుకొచ్చింది. ఆ తర్వాత టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లోనూ చోటు దక్కించుకుందీ రన్ మెషీన్. కరోనా సమయంలో రూ.1లక్ష విరాళంగా ప్రకటించి తన సేవాగుణాన్ని చాటుకుందీ యువబ్యాటర్.పాక్‌పై ప్రతాపం.దూకుడుకు కేరాఫ్ అయిన రీచా వరల్డ్ కప్‌లో భారత జట్టుకు తరగని ఆస్తిలా మారింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ప్రధాన బ్యాటర్లు విఫలైమనవేళ.. క్రీజులోకి వచ్చిన రీచా తనదైన విధ్వంసాన్ని కొనసాగించింది. దాయాది బౌలర్లకు దడపుట్టిస్తూ అజేయంగా 35 రన్స్ (20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసింది. రీచా ఇన్నింగ్స్‌తో పాక్‌కు 248 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది టీమిండియా.వైజాగ్‌లో దక్షిణాఫ్రికాపై రీచా చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడింది. సఫారీ స్పిన్నర్ల ధాటికి జట్టు స్కోర్ 200 దాటడమే గగనం అనుకున్నవేళ ఆమె పెద్ద షాట్లతో విరుచుకుపడుతూ.. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపింది. ఎనిమిదో స్థానంలో వచ్చి స్నేహ్ రానాతో 88 రన్స్ జోడించి స్కోర్ 250 దాటించింది.

# బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఓ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసింది. ఇకపై ఆ బ్యాంక్ కనిపించకపోవచ్చు. దీంతో ఆ బ్యాంక్‌లో అకౌంట్ ఉండి, అందులో డబ్బు దాచుకున్న ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. మరి ఇప్పుడు వాళ్లు ఏం చేయాలి. ఇంతకీ ఆర్బీఐ లైసెన్స్ రద్దు చేసిన బ్యాంక్ ఏది అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.. మహారాష్ట్రలో మరో సహకార బ్యాంకుపై కఠిన చర్యలు చేపట్టి, ఆ బ్యాంక్‌ను పూర్తిగా మూసివేయాలని ఆర్బీఐ ఆదేశించింది. ఈ నిర్ణయం కారణంగా వేలాది ఖాతాదారులు తమ నిధులను ఉపసంహరించుకునే అవకాశం కోల్పోయారు. సతారా జిల్లాలోని జిజామాతా మహిళా సహకారి బ్యాంక్ లైసెన్స్ రద్దు నిర్ణయం తీసుకుంటూ, ఆ బ్యాంకు వద్ద తగిన మూలధనం లేకపోవడం, ఆర్థిక లాభాల అవకాశాలు కనబడకపోవడం వంటి కారణాలను ఆర్బీఐ వెల్లడించింది.2016 జూన్ 30న రిజర్వ్ బ్యాంక్ ఈ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసినప్పటికీ, బ్యాంకు అప్పీల్ తర్వాత 2019 అక్టోబర్ 23న తిరిగి అనుమతి ఇచ్చింది. అయితే ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతను పరిశీలించేందుకు 2013%-%14 సంవత్సం ాల ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశించారు. బ్యాంకు సహకారం లేకపోవడం తో ఆ ఆడిట్ పూర్తికాలేదు. రిజర్వ్ బ్యాంక్ పేర్కొన్నదేమిటంటే, జిజామాతా మహిళా సహకారి బ్యాంకు ఆర్థిక స్థితి నిరంతరం దిగజారిపోతూ రావడంతో లైసెన్స్ రద్దు తప్ప మరో మార్గం లేకపోయింది. 2025 అక్టోబర్ 7న అధికారి




కంగా కార్యకలాపాలు నిలిపివేసి నట్లు ఆర్బీఐ పేర్కొంది. అప్పటి నుండి బ్యాంకు ఎలాంటి బ్యాంకింగ్ సేవలు అందించడం లేదు. లైసెన్స్ రద్దు తర్వాత కస్టమర్లు కొత్తగా డిపాజిట్లు చేయడం లేదా పాత ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ చేయడం సాధ్యంకాదు. బ్యాంకు లావాదేవీలపై విచారణ పూర్తయ్యే వరకు ప్రతి డిపాజిటర్ తన ఖాతాలో ఉన్న మొత్తానికి గరిష్టంగా రూ.5 లక్షల వరకు మాత్రమే క్లెయిమ్ చేసుకోవచ్చని డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ద్వారా తెలిపింది.ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో బ్యాంకు తన డిపాజిటర్లకు మొత్తం రుణాలు తిరిగి చెల్లించే స్థోమత లేదని స్పష్టం చేసింది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇటువంటి సంఘటనలు చిన్న స్థాయి డిపాజిటర్లలో భయాందోళనలకు దారితీస్తాయి. తీసుకున్న ఈ నిర్ణయం, భవిష్యత్‌లో ఇతర సహకారి బ్యాంకులకు హెచ్చరికగా నిలుస్తుందని వారు విశ్లేషిస్తున్నారు. చిన్నస్థాయి సహకారి బ్యాంకులు బలమైన ఆర్థిక నియంత్రణలు పాటించకపోతే ఇలాంటి పరిణామాలు మళ్లీ పునరావృతమయ్యే అవకాశం ఉందని సూచించింది. బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణ అత్యవసరమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# గోల్డ్ ప్రియులకు శుభవార్త కాస్త తగ్గిన బంగారం ధరలు

గోల్డ్ ప్రియులకు శుభవార్త. గత కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకుకాస్త బ్రేక్ పడింది. నేడు గోల్డ్ రేటు గరిష్ఠంగా రూ. 1860 తగ్గింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లోని బంగారం ధరల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ,1,860 తగ్గి రూ.1,22,290కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రూ,1,700 పతనమై రూ.1,12,100 పలుకుతోంది. అదే దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,22,440కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,200గా పలుకుతోంది. ముంబై, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,12,100గా, 24 క్యారెట్ల 10 గ్రాముల




ధర రూ.1,22,290గా ఉంది.ఇదిలా ఉండగా వెండి ధర మాత్రం ఆల్‌టైమ్ హైకి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3,000 పెరిగి ధర రూ.1,80,000కి ఎగబాకింది. కాగా, ఐదు రోజుల్లోనే కిలో వెండి ధర రూ.15 వేలు పెరగడం గమనార్హం. రానున్న రోజుల్లో వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్ తొలి బౌలర్‌గా రికార్డు


ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. ఈ బౌలర్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు. ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా రషీద్ ఖాన్ నిలిచాడు. ఇంతకీ ఆయన సాధించిన రికార్డు ఏమిటి అనే కదా మీ సందేహం. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.తాజాగా బంగ్లాదేశ్‌తో ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు జరగనున్నాయి. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ సాధించనిన రికార్డును రషీద్ తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20లు. ఈ ఫార్మాట్లలో 200ం వికెట్లు, 150ం వికెట్లు తీసిన ఏకైక బౌలర్ రషీద్ ఖాన్. ఇటు ఐపీఎల్‌లోనూ 150ం వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు. ఐపీఎల్ ద్వారా ఈ అఫ్గాన్ బౌలర్ ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కి సుపరిచితుడు.ఇక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య తొలి వన్డే విషయానికి వస్తే.. ఈ క్రమంలో బుధవారం జరిగిన తొలి వన్డేలో అఫ్గాన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ 3 వికెట్లు తీశాడు. దీంతో వన్డే ఫార్మాట్‌లో 200ం వికెట్లు తీసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా నిలిచాడు. కేవలం 115 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అతడి తర్వాత మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ సాధించనిన రికార్డును రషీద్ తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20లు. ఈ ఫార్మాట్లలో 200ం వికెట్లు, 150ం వికెట్లు తీసిన ఏకైక బౌలర్ రషీద్ ఖాన్. ఇటు ఐపీఎల్‌లోనూ 150ం వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు. ఐపీఎల్ ద్వారా ఈ అఫ్గాన్ బౌలర్ ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కి సుపరిచితుడు.ఇక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య తొలి వన్డే విషయానికి వస్తే.. అబుదాబీ వేదికగా ఈ రెండు జట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 48.5 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ (60), తౌహిద్(56) హాఫ్ సెంచరీలు చేశారు. రషీద్ 3, అజ్మతుల్లా 3, ఘజన్‌ఫర్ 2, ఖరోటె 1 వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ 47.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన 226 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్లు రహ్మతుల్లా




గుర్బాజ్ (50), రహ్మత్ షా (50) అర్ధ శతకాలతో పాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (40), షాహిది (33లి) విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో అఫ్గాన్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

# ప్రపంచంలోని ప్రతి ఒక్కరి నెత్తిపై అప్పు

చైనా ఆఫ్రికన్ దేశాలు, పాకిస్తాన్, శ్రీలంక, మాల్దీవులు, అనేక ఇతర దేశాలకు డబ్బు అప్పుగా ఇస్తుంది. అయితే, చైనా స్వయంగా 18 ట్రిలియన్ డాలర్ల అప్పును కలిగి ఉంది. జపాన్ అమెరికాకు చాలా డబ్బు ఇచ్చింది. ఆ దేశం కూడా అప్పుల్లో మునిగిపోతోంది. అమెరికా ప్రపంచంలోని అనేక దేశాలకు ఆర్థిక సహాయం కూడా అందిస్తుంది. అయితే ప్రపంచంలోనే అత్యంత అప్పుల పాలైన దేశం అనే అపఖ్యాతిని కలిగి ఉంది. ఇలానే చాలా పాలయ్యాయి.ప్రపంచవ్యాప్తంగా 300 ట్రిలియన్ డాలర్ల అప్పులుఅన్ని దేశాలు ఒకదానికొకటి అప్పులు ఇస్తున్నాయి, అప్పుల చక్రాన్ని సృష్టిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఊగిసలాడుతోందని పెట్టుబడి బ్యాంకర్ సార్థక్ అహూజా అన్నారు. లింక్డ్ఇన్ పోస్ట్‌లో సార్థక్ అహూజా అప్పు తగ్గడం లేదని, బదులుగా పెరుగుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విలువ 100 ట్రిలియన్ డాలర్లు మాత్రమే. కానీ 300 ట్రిలియన్ డాలర్లు




అప్పులో మునిగిపోతున్నాయి. మొత్తం ప్రపంచం అమెరికా ఆర్థిక వ్యవస్థ కంటే పది రెట్లు పెద్ద అప్పును కలిగి ఉంది.సామాన్య ప్రజలే రుణదాతలు.వివిధ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడానికి డబ్బు అవసరం. ప్రభుత్వాలు వివిధ రకాల బాండ్లు లేదా డిబెంచర్ల ద్వారా సాధారణ ప్రజల నుండి, ప్రైవేట్ సంస్థల నుండి డబ్బు తీసుకుంటాయి. యునైటెడ్ స్టేట్స్ 36 ట్రిలియన్ డాలర్ల అప్పును కలిగి ఉంది. ఇందులో 70 శాతం సాధారణ ప్రజలకు బాకీ ఉంది. అమెరికా మాత్రమే కాదు, చాలా దేశాలకు ఇలాంటి అప్పుల కథలు ఉన్నాయి. వారి ప్రభుత్వ అప్పు చాలా ఎక్కువగా ఉంది. అదనంగా, ప్రభుత్వాలు ఎక్కువ డబ్బు కోసం అవసరమైన దానికంటే ఎక్కువ డబ్బును ముద్రిస్తాయి. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. పెరుగుతున్న ధరల వే ఆర్థిక వ్యవస్థను నెమ్మదిస్తుంది.బాండ్లను విక్రయించడానికి ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లను అందిస్తుంది. ఫలితంగా, స్టాక్ మార్కెట్ పడిపోతుంది. అందువలన, ఒక చర్య, దాని ప్రభావం, మరొక ప్రభావం, ఆర్థిక వ్యవస్థ స్తబ్దత స్థితిలో కదులుతోందని ఆర్థిక నిపుణుడు సార్థక్ అహూజా అంటున్నారు. ప్రభుత్వ కరెన్సీల విశ్వసనీయత తగ్గుతున్న కొద్దీ, బంగారం, వెండి వంటి సాంప్రదాయ విలువైన లోహాలు మరింత ముఖ్యమైనవిగా మారుతున్నాయని ఆయన అన్నారు. అనిశ్చిత కాలంలో వాటి అవసరం గతంలో కంటే ఎక్కువగా ఉందని నిపుణులు విశ్వసిస్తున్నారు.

శనివారం,
అక్టోబర్ 11, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్

## బండ్ల గణేష్ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన బన్నీ వాసు



తెలుగు చిత్ర పరిశ్రమలో ఓ ఈవెంట్‌కు బండ్ల గణేష్ హాజరైతే, వార్తే అనుకోవాలి. ఆయన మాటలు తరచూ వివాదాస్పదం అవుతుంటాయి. ఇటీవల జరిగిన, 'లిటిల్ హార్ట్స్' సక్సెస్ మీట్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ వ్యాఖ్యల్లోని పరోక్ష విమర్శలు అల్లు అరవింద్ గురించి అంటూ ప్రచారం జరగడంతో, ప్రొడ్యూసర్ బన్నీ వాసు వెంటనే స్పందించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వివాదంపై మరోసారి ఆయన స్పందించారు. మేటర్‌లోకి వెళితే లిటిల్ హార్ట్స్ ఈవెంట్‌లో బండ్ల గణేష్ తనదైన స్టైల్‌లో మాట్లాడుతూ, "ఇప్పుడు నీ సినిమా హిట్ అయింది కాబట్టి అందరూ నీ చుట్టూ తిరుగుతున్నారు. ఇది 20 రోజుల మాయ. మహేష్ బాబు ట్వీట్ చేశాడు, విజయ్ దేవరకొండ షర్ట్ ఇచ్చాడు అని ఆనందపడకు" అని అన్నారు. అలాగే, "ఇండస్ట్రీలో ప్రతి ఒక్కరూ మెగాస్టార్ బావమరిదిలా, స్టార్ కమెడియన్ కొడుకులా, ఐకాన్ స్టార్ తండ్రిలా పుట్టలేరు. కొందరికే అదృష్టం దక్కుతుంది. మిగతావాళ్లంతా కష్టపడితే చివరికి క్రెడిట్ మాత్రం వాళ్లకే వెళ్లిపోతుంది" అని కూడా చెప్పారు. ఈ మాటలు అల్లు అరవింద్‌పై పరోక్షంగా చేసారనే అభిప్రాయం ఆడియెన్స్ మధ్య పెరిగింది. ఈ వ్యాఖ్యలు చేసిన సమయంలో అల్లు అరవింద్ పక్కనే కూర్చున్న బన్నీ వాసు కాస్త అసహనంగా కనిపించారు. బండ్ల గణేష్‌ను చూస్తూ "ఇలా ఇరికించేశాడేంటి!" అన్నట్టు హావభావాలు చూపించారు. తర్వాత మైక్ తీసుకుని స్పష్టంగా చెప్పారు. అల్లు అరవింద్ గారు స్టార్ కమెడియన్‌కి పుట్టారు అనడం సరికాదు. ఆయన పుట్టిన తర్వాతే అల్లు రామలింగయ్య గారు స్టార్ కమెడియన్ అయ్యారు. బండ్ల గణేష్‌కి ఆ విషయం తెలియకపోవచ్చు అని అన్నారుఇక తాజా ఇంటర్వ్యూలో బన్నీ వాసు ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు నిజంగా షాకింగ్‌గా అనిపించాయి. అల్లు అరవింద్ గారు ఇండస్ట్రీకి చేసిన సేవలు తారాస్థాయిలో ఉన్నాయి. ఆయన గురించి అలా మాట్లాడడం నాకు చాలా బాధ కలిగించింది. ఆ రోజు ఈవెంట్‌లో ఉన్న హ్యాపీ మూడ్ అంతా గల్లంతయ్యింది" అని అన్నారు. అయితే బండ్ల గణేష్ వ్యాఖ్యలు కొందరికి అసహనం కలిగించిన, మరికొందరు మాత్రం "వాస్తవం చెప్పారు" అంటూ ఆయనను సమర్థిస్తున్నారు. గణేష్ వ్యాఖ్యల వెనుక నిజాయితీ ఉందని చెప్పే వారూ ఉన్నారు. కానీ పబ్లిక్ ఈవెంట్‌లో వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని పరిశ్రమలో చాలా మంది అంటున్నమాట.

## పనిగంటల వివాదం తొలిసారి స్పందించిన దీపికా పదుకొణే



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవలే తల్లిగా ప్రమోషన్ పొందిన ఆమె, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో రూపొందుతున్న 'స్పిరిట్', 'కల్కి 2898 ఎ.డి.2' వంటి భారీ ప్రాజెక్టుల నుంచి తప్పుకోవడం తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నిర్ణయానికి గల కారణాలపై మేకర్స్ క్లారిటీ ఇవ్వనప్పటికీ, సోషల్ మీడియాలో పలువురు వినిపించిన వాదనలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా ఓ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో దీపిక స్పందిస్తూ, "నాకు ఇబ్బందిగా అనిపిస్తే ఏ ప్రాజెక్ట్ అయినా అంగీకరించను" అని స్పష్టం చేశారు. 'భారతీయ చిత్ర పరిశ్రమలో చాలా మంది హీరోలు సంవత్సరాలుగా రోజుకి 8 గంటల పని మాత్రమే చేస్తున్నారు. ఇది ఎటువంటి రహస్యమైన విషయం కాదు. కానీ అది ఎప్పుడూ వార్తల్లోకి రాలేదు. వారెవరో పేర్లు చెప్పాలనుకోవడం లేదు కానీ, వారంతా సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే పనిచేస్తూ, వీకెండ్స్ పూర్తిగా వారి సొంత పనులు చేసుకుంటారు," అని దీపిక వివరించారు. 'స్పిరిట్' మరియు 'కల్కి 2' చిత్రాల నుంచి ఆమె తప్పుకోవడంపై నేరుగా మాట్లాడకపోయినా, తన పని సమయాలు గురించి తాను గట్టిగా నిలబడిన విషయాన్ని పరోక్షంగా వెల్లడించారు. సోషల్ మీడియాలో "రెమ్యునరేషన్ ఎక్కువ అడిగిందన్న" వార్తలు చక్కర్లు కొట్టగా, దానిపై ఏ మాత్రం స్పందించకుండానే దాటవేశారు. "న్యాయంగా పోరాటం చేసినందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారా?" అనే ప్రశ్నకు దీపిక స్పందిస్తూ, ఇలాంటి పరిస్థితులు నాకు కొత్తకావు. ఎన్నో పోరాటాలు నిశ్శబ్దంగా చేశాను. వాటిపై ప్రతిస్పందించడంలో ఆసక్తి లేదు. గౌరవంగా ఉండాలంటే సైలెంట్‌గా పోరాటం చేయడం నేర్చుకోవాలి" అని హింట్ ఇచ్చారు. ప్రస్తుతం దీపిక పదుకొణే షారుక్ ఖాన్ %-% సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో నటిస్తోంది. అలాగే అల్లు అర్జున్ %-% అట్లీ కలయికలో తెరకెక్కనున్న మరో పాన్-ఇండియా చిత్రానికి కూడా ఆమె సైన్ చేసింది. ఈ రెండు చిత్రాలు భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ కాగా, ఈ సినిమాలతో దీపికా క్రేజ్ మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తుంది.

## తెలుగు దివ్యభారతి



సినిమాలతో సమానంగా సీరియల్స్‌కు కూడా మంచి క్రేజ్ ఉంటుంది. అలాగే సినీ సెలబ్రెటీలకు ఏ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉంటుందో సీరియల్ యాక్టర్స్‌కు కూడా అదే రేంజ్‌లో ఫాలోయింగ్ ఉంటుంది. ఇక సీరియల్స్ లో టాప్ రేటింగ్ తో దూసుకుపోతున్న సీరియల్ బ్రహ్మముడి. ఈ సీరియల్‌కు చాలా ఫ్యాన్ బేస్ ఉంది. ఈ సీరియల్‌లోని ప్రతి క్యారెక్టర్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. కావ్య , కనకం, కృష్ణమూర్తి, స్వప్న, అప్పూ, అపర్ణ, సుభాష్, ఇందిర, సీతారామయ్య, ప్రకాశం, ధాన్యలక్ష్మీ, రుద్రాణి, రాహుల్, కళ్యాణ్ , అనామిక ఇలా ఈ సీరియల్‌లో నటించిన అందరి పాత్రలు అభిమానులకు బాగా గుర్తుండిపోయాయి. ఇక ఈ సీరియల్ లో స్వప్న అనే పాత్ర కూడా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. ఆ పాత్రలో మొన్నటి వరకూ.. హమీదా ఖాతూన్ నటించింది. కానీ ఇప్పుడు ఆమె ప్లేస్ లోకి మరో నటి వచ్చింది. బ్రహ్మముడి సీరియల్ లో స్వప్న పాత్రలో రూప ముగ్గల్ల నటిస్తుంది. రూప ముగ్గల్ల బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితురాలే.. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. సినిమాలకు, సీరియల్స్ కు మన దగ్గర విపరీత మైన క్రేజ్ ఉంది. సినిమాలకు సమానంగా సీరియల్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. లాక్ డౌన్ తర్వాత సీరియల్స్ చూసే ఆడియన్స్ సంఖ్య భారీగా పెరిగిపోయింది. రకరకాల సీరియల్స్ ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటూ దూసుకుపోతున్నాయి. ఇక సీరియల్స్‌లో నటించిన చాలా మంది ముద్దుగుమ్మలు ఇప్పుడు సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటున్నారు. రీల్స్ , ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రూప ముగ్గల్ల షేర్ చేసే రీల్స్ కు సోషల్ మీడియాలో యమా క్రేజ్ ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. అందచందాలతో కుర్రకారును కట్టిపడేస్తుంది రూప. తాజాగా షేర్ చేసిన వీడియోకు ఓ అభిమాని "మీరు తెలుగు దివ్యభారతి" అని రాసుకొచ్చాడు. మరొకరు "ఆ కళ్ళలోనే ముగ్గులు కనిపిస్తున్నాయి" అని కామెంట్స్ చేశాడు. ఇప్పుడు ఈ అమ్మడి ఫోటోలు, వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## ఓటీటీలోకి వచ్చేసిన 'మిరాయ్



గతేడాది హనుమాన్‌తో సూపర్ డూపర్ హిట్ అందుకున్నాడు తేజ సజ్జా. దీని తర్వాత చాలా గ్యాప్ తీసుకున్నప్పటికీ మిరాయ్ వంటి మరో బ్లాక్ బస్టర్ తోనే మన ముందుకు వచ్చాడీ యంగ్ హీరో. కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ ఫాంటసీ యాక్షన్ ఎంటర్ టైనర్ లో మంచు మనోజ్ విలన్ గా నటించడం విశేషం. రితికా నాయక్ హీరోయిన్ గా యాక్ట్ చేయంగా, సీనియర్ నటి శ్రియ మరో కీలక పాత్రలో మెరిసింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆస్తికరమైన కథా కథనాలు, తేజ సజ్జా, మంచు మనోజ్ ల పోటా పోటీ నటన, అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్సులు ఆడియెన్స్ కు మంచి థ్రిల్ అందించాయి. కేవలం రూ.60 కోట్ల బడ్జెట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిన మిరాయ్ ఓవరాల్ గా రూ. 150 కోటలకు పైగా కలెక్షన్లు సాధించింది. రికార్డు వసూళ్లతో నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన మిరాయ్ ను ఓటీటీలో చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు వారి నిరీక్షణకు తెరపడింది.మిరాయ్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్ స్టార్ సొంతం చేసుకుంది. అక్టోబర్ 10 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు ఇది వరకే సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే మిరాయ్ సినిమా స్ట్రీమింగ్ కు వచ్చింది. తెలుగుతో పాటు పలు భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. పుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు నిర్మించిన మిరాయ్ సినిమాలో జగపతి బాబు, జయరాం, గెటప్ శీను తదితరులు కీలక పాత్రలు పోషించారు. గౌరా హరి స్వరాలు సమకూర్చారు. థియేటర్లలో కాసలు వర్షం

## రంగుల చిలక వయ్యారాలతో కవ్విస్తున్న అనన్య నాగళ్ల



సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. షార్ట్ ఫిల్మ్స్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు.సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. షార్ట్ ఫిల్మ్స్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు.సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. షార్ట్ ఫిల్మ్స్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు.ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ అనతికాలంలోనే తెలుగు నాట క్రేజీ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే, మరోవైపు సహాయనటిగా ఇతర హీరోల సి చిత్రాల్లోనూ మెప్పిస్తోందీ ఈ చిన్నది.ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ అనతికాలంలోనే తెలుగు నాట క్రేజీ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే, మరోవైపు సహాయనటిగా ఇతర హీరోల సి చిత్రాల్లోనూ మెప్పిస్తోందీ ఈ చిన్నది.షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు ఆమెకు ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ప్రియదర్శితో కలిసి మల్లేశం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది.షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు ఆమెకు ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ప్రియదర్శితో కలిసి మల్లేశం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతం, మళ్లీపెళ్లి, పొట్టేల్, తంత్ర తదితర సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది.ఇటీవల అనన్య నటించిన శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఇందులో ఆమె పోషించిన పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.ఆ తర్వాత మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతం, మళ్లీపెళ్లి, పొట్టేల్, తంత్ర తదితర సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది.ఇటీవల అనన్య నటించిన శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఇందులో

## రాజమౌళి బర్త్‌డే స్పెషల్ వీడియోను వదిలిన బాహుబలి టీమ్




తెలుగు సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన వారిలో మొదటగా గుర్తుకువచ్చేది దిగ్గజ దర్శకుడు రాజమౌళి అని చెప్పక తప్పదు. ఈగ సినిమాతో ఇండియా మొత్తాన్ని తనవైపు తిప్పుకున్న జక్కన్న ఆ తర్వాత వచ్చిన బాహుబలితో ఒక్కసారిగా వరల్డ్ వైడ్‌గా పాపులర్‌గా మారాడు. ఈ సినిమా మంచి విజయం అందుకోవడమే కాకుండా దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ఇండియాన్ బాక్సాఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలలో టాప్ 5లో కొనసాగుతుంది. అయితే ఈ సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా వచ్చి ఇటీవల 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీ రెండు భాగాలను కలిపి ఒకే పార్ట్‌గా కలిపి అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. అయితే నేడు రాజమౌళి పుట్టినరోజు కావడంతో బాహుబలి టీమ్ ఒక స్పెషల్ వీడియోను పంచుకుంది. ఈ వీడి యోలో బాహుబలిని ప్రపంచ స్థాయి సినిమాగా మలచడానికి రాజమౌళి చేసిన కృషి స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా బిజ్జలదేవా మేకింగ్ సీన్ హైలైట్‌గా నిలిచిందని చెప్పవచ్చు. వైరల్‌గా ఈ వీడియోను మీరు చూసేయండి.

**Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**